నాలుగు పేజీలు అ. బి. 0-1-0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైద్రాబాద్ 13-4-55 బుధవారం

గోలకొండ పత్రిక
సంవత్సరం చందా అ.బి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ 13-0-0
మూడు మాసముల „ 6-12-0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925
రిజిష్టర్డు H నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.

సంపుటము 8
సంచిక 82

13.6.55
100522

అఖిలభారత రామరాజ్య పరిషత్తు

బొంబాయి, ఏప్రిల్ 12

అఖిలభారత రామరాజ్య పరిషత్తు ఆరవ వార్షిక సమావేశం బొంబాయిలో ఏప్రిల్ 23, 24 తేదీలలో జరుగగలదు. స్వామీసంపూర్ణానందజీ అధ్యక్షత వహిస్తారు.

ఈ సమావేశంలో రాజకీయ, సాంఘిక, ఆర్థికవిషయాలు, గోవా, కాశ్మీర్ సమస్యలు, హిందూకోడ్‌బిల్లు, విడాకులు, ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక విధానం, రాజ్యాంగ సవరణ, ఇంగ్లీషుస్థానే ప్రభుత్వ కార్యకలాపాలన్నింటిలో హిందీని ప్రవేశపెట్టుట మొదలగునవి చర్చింపబడుతాయి. [యు. పి. ఐ]

స్వల్ప ఆస్తులుకలవారికి వారి హక్కులకు సంపూర్ణ రక్షణ

ప్రాంతీయ సంధులు ఈజిప్టుకు ఇష్టంలేదు

సంపూర్ణ స్వాతంత్ర్యమంటే మాకు విశ్వాసమున్నదని కర్నల్ నాసిర్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ప్రాంతీయ రక్షణ ఒడంబడికలు చేసుకోజాన్ని ఈజిప్టు వ్యతిరేకిస్తుంటమే సంపూర్ణ స్వాతంత్ర్యాన్నే తమ దేశం విశ్వసిస్తుందనీ యీ వేళ మధ్యాహ్నం 12-30 లకు ఎయిరిండియా ఇంటర్నేషనల్ విమానంలో కరాచీ నుండి ఇక్కడికి వచ్చిన ఈజిప్టు ప్రధాని లెఫ్టినెంట్ కర్నల్ కమెల్ అబ్దెల్ నాసిర్ పాలం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ, రాయబార ఉద్యోగులు, కేంద్ర మంత్రి మౌలానా ఆజాద్ ప్రజానీకం నాసిర్‌కు స్వాగతం పలికారు.

ఇన్నాళ్ళూ తాము పరాయిపాలనకు లొంగిఉన్నామనీ అందువల్ల తమ ఒడంబడికలకన్న సంపూర్ణ స్వాతంత్ర్యాన్నే గౌరవిస్తామనీ నాసిర్ ఉద్ఘాటించారు. ఉభయదేశాలమధ్య స్నేహం సౌహార్దాల పెంపుకలగ్రద్దేశిస్తూ తాను ప్రధాని నెహ్రూతో మంచి నాలు జరుపుతానని దూరప్రాచ్య వ్యవహారాలుకూడా చర్చిస్తానని నాసిర్ అన్నారు.

పాకిస్థాన్ ప్రధానితో కూడా తాను ఉభయదేశాల స్నేహ సౌహార్దాలను గురించే మాట్లాడానని విదేశాంగ విధానాలను గురించి చర్చించలేదని ఒక విలేఖరి ప్రశ్నకు నాసిర్ జవాబిచ్చాడు.

ఇస్లామిక్ కూటమి గురించి ఒక విలేఖరి ప్రశ్నించగా ఈజిప్టు కూడా ఇస్లామిక్ దేశం కావున ఇతర ఇస్లామిక్ దేశాలతో స్నేహ సంబంధాలను కోరుకున్నదేగాని ఇస్లామిక్ కూటమి అంటూ వేరే ఉండదని అన్నాడు. టర్కీ ఇరాక్ సంధిని గురించి ఆరు గంటల అతిథి నవ్వి అది పాత పురాణమనీ ఆవిషయమై ఈజిప్టు అభిప్రాయాలు తెలిపేశామన్నాయనీ అన్నాడు.

నెహ్రూతో సంప్రదింపుల తర్వాత ఉభయులూ కలిసి పంచశీల సిద్ధాంతానికి కట్టుబడిఉండేట్లు ప్రకటన చేస్తారా అని ఒకరు ప్రశ్నించగా తనకు పంచశీలంటే ఏమిటో తెలియదనీ మా విన్నవాన్నికి సంబంధించిన సిద్ధాంతాలు మాకున్నాయనీ నాసిర్ అన్నాడు.

భారతదేశానికి రావడమే కాదు, తాను ఈజిప్టు విడిచి బయట కాలు పెట్టడమే ఇది ప్రథమ పర్యాయమని నాసిర్ తెలిపాడు.

12-30 లకు నాసిర్ ప్రయాణం చేసిన విమానం కరాచీ నుండి పాలంచేరాగానే సుమారుమీద ప్రజలు జయజయ నినాదాలు చేశారు. మొట్టమొదట ప్రధాని నెహ్రూ, తర్వాత చీఫ్ అఫ్ ప్రొటోకోల్ బి.ఎస్. శ్రీప్రకాశ్, రాష్ట్రపతి సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ యదునాథ్‌సింగ్, ఈజిప్టు రాయబారి ఇస్మాయిల్ కమలీలు నాసిర్ ప్రభృతులను అహ్వానించారు.

గౌరవందన స్వీకారానంతరం నాసిర్‌కు మంత్రులు, ఉన్నతాధికారులు పరిచయం చేయబడ్డారు, తనను చూడవచ్చిన జనసందోహానికి దగ్గరగా వెళ్ళి నాసిర్ వారి అభినందనల నందుకున్నాడు. తర్వాత అయిన ప్రధాని నెహ్రూతో తాను హైద్రాబాద్ భవనానికి వెళ్ళారు.

ఈ సాయంత్రమే ఆయన ఆగ్రా వెళ్ళి తాజ్‌మహల్‌ను సందర్శించి, తిరిగి నగరానికి చేరుకున్నారు.

(యు. పి. ఐ)

ఆసియాలోకెల్ల గౌరానీ ప్రత్యేకత

బ్రిటిష్‌బోటనీ నిపుణుని ప్రశంస

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

హయిద్రాబాదురాష్ట్రములో ప్రతి గింజల్లో అభివృద్ధికరమైన నరకాలను కనుగొనడంద్వారా సాధించబడిన ప్రగతిని మాంచెస్టర్ విశ్వవిద్యాలయ బోటనీ ప్రొఫెసర్ డా॥ హార్లాండ్ అభినందించినట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

భారతదేశంలో సాగుకున్న ప్రతి పరిశోధనాకృషిని నమీక్షించడానికి డా॥ హార్లండ్ భారత ప్రభుత్వముచే ఆహ్వానింపబడ్డాడు.

ఆసియాలోని సూపర్‌పైన్ ప్రతి రకాల్లో హయిద్రాబాదులోని గౌరానీప్రతి ఉత్తమమైనదనీ యీ గౌరానీ రకాలకు "హయిద్రాబాదు సూపర్‌పైన్" అని పేరు పెట్టవచ్చుననీ డా॥ హార్లండ్ అన్నాడు.

హయిద్రాబాదుప్రభుత్వ వ్యవసాయశాఖ ప్రత్తిగింజల పంపిణీస్కీముకు ఆయనమెచ్చుకున్నాడు. ఇతరరాష్ట్రాలనుండి ముఠికప్రతి రకాలు హయిద్రాబాదుకు రాకుండా చూడాలని ఆయన సూచించారు.

(యు. పి. ఐ.)

అమ్మకం పన్ను సవరణ బిల్లు

హైద్రాబాద్ శాసనసభ ఆమోదం

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్ర శాసన సభ నేడు హైద్రాబాద్ జనరల్ సేల్సు టాక్సు (సవరణ)బిల్లు హైద్రాబాద్ మోటార్ వాహనాల బిల్లులను ఆమోదించినది.

హైద్రాబాద్ వ్యవసాయ ఆదాయపన్ను సవరణబిల్లు ప్రథమ పరిశీలన కూడా నేడు ముగిసినది. ఈ బిల్లు ప్రస్తుతం 10 వేల హాలీ ఆదాయానికి ఇవ్వబడిన పన్ను మినహాయింపును రు. ఐ. జి. 5 వేలకు తగ్గిస్తున్నది. లేనిచో ఈ చట్టము ప్రభుత్వము ఆదాయము సంతృప్తికరముగా ఉండబోదు.

విడుగంటలలోగా ఈ కార్యక్రమం పూర్తి చేయబడిన తర్వాత సభ రేపటికి వాయిదా వేయబడినది.

రాజ్యాంగపు నాల్గవ సవరణబిల్లుకు లోకసభ ఆమోదం

దేశాభివృద్ధికిగల మరికొన్ని ఆటంకాలను ఇది నిర్మూలింపగలదని నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 12

నేడు లోకసభ రాజ్యాంగపు నాల్గవ సవరణ బిల్లును 297 ఓట్ల మెజారిటీ సభానభ్యులతో హర్ష ధ్వానాల మధ్య ఆమోదించినది.

రాజ్యాంగపు నాల్గవ సవరణ బిల్లుకు అనుకూలంగా 302 వ్యతిరేకంగా 5 ఓట్లు వచ్చినవి. ఈ బిల్లు తృతీయ పరిశీలనలో ప్రతిపక్షాలు చేసిన వివర్శకు నెహ్రూ ఉద్రేకపూరితమైన సుదీర్ఘ సమాధానాన్ని ఇచ్చాడు.

స్పీకర్ మావలంకర్ ఓటింగ్ ఫలితాన్ని వెల్లడి చేస్తూ బిల్లుకు ఆమోదాన్ని తెలిపేవారి సంఖ్య ఇంకొక రెండు అధికమైనదని వ్యతిరేకులసంఖ్య మూడికి తగ్గినదని అన్నారు. క్లాజు వారీ పరిశీలనలో అనుకూలురు 30 వ్యతిరేకులు ఎనమిది మంది.

సెహల్నీ పర్చకు సమాధాన మిస్తూ అతి కొద్దిమంది మాత్రమే రాజ్యాంగ సవరణ బిల్లుకు వ్యతిరేకులని సభలో అత్యధిక సంఖ్యాకులు ఈ మార్పును అభిలషిస్తున్నారని తెలిపారు. ఇంకా ఇలా పేర్కొన్నారు:

"కొద్ది అస్తి కల యజమానులు వారి హక్కులు పరిపూర్ణంగా రక్షింపబడుతవి. అదిధంగా రక్షణ ఇవ్వకపోవడం అన్యాయమే కాగలదు. ఈ సవరణ బిల్లు యొక్క ప్రధాన ఆశయం కూడా ఇదే. వారి ప్రయోజనాలకు ఇది ఎట్టి భంగం కలిగింపబోవడంలేదు. విదోన్వల్పమాత్రపు లేక అన్యాయమైన నష్టపరిహారాన్ని ఇచ్చుట కూడా ఈ బిల్లు ఉద్దేశం కాదు. నష్ట పరిహారం ఎంత ఇవ్వాలి ఏదామాపాలో ఇవ్వాలి అనే విషయాలు క్రమబద్ధంగా ఆలోచింపబడి నిర్ణయాలు తీసుకొనబడటం వాంఛనీయము."

"ప్రొఫెసర్ ముఖర్జీ కొన్ని ప్రాతిపదిక విషయాల పేర్కొని అభివృద్ధిని త్వరితం చేయాలని అన్నారు. నిస్సందేహంగా వారు తెలిపిన ముఖ్యమైన విషయాలు, అన్ని పార్టీలు దేశాభివృద్ధిని త్వరితంగా సాధించాలన్న ఆవశ్యకతను గుర్తించడం ఆహ్వానింపదగినది. మనమంతా ఆర్థిక తదితర విషయాలలో దేశం సత్వరంగా పురోగమించాలని వాంఛిస్తున్నాము. కాని దానికి కొన్ని పరిమితులు ఉన్నవి. అభివృద్ధి అంటే ఏమిటో సరిగా గ్రహింపలేక ఉన్నవాటిని ప్రస్తుత వ్యవస్థను దూరదృష్టి రహితంగా చెడగొట్టివేయడం చేయగూడదు. ఇందువల్ల కొన్ని దుష్ఫలితాలు కలుగగలవు. సాముదాయకంగా ఆలోచిస్తే సత్వరాభివృద్ధికని తీవ్రచర్యలు తీసుకొనుటకన్నా క్రమముగతంగా ముందుకుపోవుటయే నాంఛనీయం. ఇట్టి ఆలోచన అనుభవరహితమైనది కాదు. అంతర్జాతీయ చరిత్ర జాతీయ పోరాట చరిత్రను గమనించవలెను. పరిస్థితులు ఒత్తిడి చేయనిది ఏ దేశంలో గూడా ఉన్న వ్యవస్థకు నిర్మింపబోయేదానికి సంబంధం లేకుండా తీవ్రచర్యలు తీసుకొని విచ్ఛిన్నం చేయడం జరుగలేదు."

భారతదేశంలో క్రమక్రమముగా పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్నాం. ఇందువల్ల మనకు చెక్కులాటాలు కలిగినవి. నష్టాలు స్వల్పమేనని. రాజ్యాంగాన్ని సవరించుట ద్వారా తీసుకొంటున్న చర్యలు స్వల్పమైనవి, దీనివల్ల కొన్ని నష్టాలను వ్యక్తిగతంగా కొన్ని నష్టాలు ఎదురైనా సమాజ శ్రేయస్సుకు ఈ సవరణ ఉపకరించగలదని తెలిపారు.

ఈ సందర్భములో ఒక ప్రకటనను చేసినది.

భారత కమ్యూనికేషన్స్ మంత్రి జగ్‌జీవన్‌రాం పైనీస్ ప్రధాని చౌ ఎన్ లైకు ఒక సందేశాన్ని పంపుతూ ఇలా తెలిపారు.

"కాండాంగ్ పైనీస్ ప్రతినిధివర్గాన్ని తీసుకొని వెళ్ళుతున్న ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానప్రమాదానికి లోనయినందున గాఢసంతాపాన్ని తెలుపుతున్నాము. ఈ ప్రమాదంలో కొందరు ప్రతికినటుల తెలియుచున్నది. వీరినిరక్షించుటకు అన్ని ప్రయత్నాలు చేయబడగలవు.

పి.ఎస్.పి. వర్కర్ల అరెస్టు

బోధన్ ఫ్యాక్టరీవద్ద సత్యాగ్రహం చేసినందుకు

హైద్రాబాద్, ఏప్రిల్ 12

నిజామ్ సుగర్ ఫ్యాక్టరీవద్ద సత్యాగ్రహాలు చేసినందుకుగాను 5 గురు పి.ఎస్.పి. వర్కర్లు- కిషన్, నారాయణగౌడ్, లక్ష్మి, లింగా, గంగారాం అనువారు- అరెస్టయినట్లు పి.ఎస్.పి. కార్యాలయం ద్వారా తెలుస్తున్నది.

ఫ్యాక్టరీ మేనేజిమెంటు ఎక్‌సాలీ పంటను అంగీకరించాలని కోరుతూవీరు సత్యాగ్రహం జరిపారట.

సబార్డినేటు కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు వాయిదా

హైద్రాబాద్, ఏప్రిల్ 12

ఆంధ్రదేశ్ యావత్తుకు అంతిమఎన్నికలై ఏర్పాట్లు జరుగవలసియున్నందున ఏప్రిల్ 22 నుండి మే 22 వరకు జరుగవున్న సబార్డినేట్ కాంగ్రెసు కమిటీల ఎన్నికలు ప్రస్తుతానికి వాయిదా పడినట్లు పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సావనేకర్ ఒకప్రకటన చేశారు.

గద్వాల పబ్లిక్ పార్కు వ్యవహారం

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

రెవిన్యూబోర్డులో 1951,52,53, 54 సంవత్సరాలందు వరుసగా 1106, 1461, 2177, 1489 అప్పీలు కేసులు దాఖలుచేయబడ్డాయనీ, వివిఎప్పుడు పరిష్కరించబడ్డాయన్న విషయం చెప్పటం కష్టంగానీ 766 కేసులు ఒకే సంవత్సరంలోను 2223 కేసులు రెండు సంవత్సరాల్లోను 2797 కేసులు మూడుసంవత్సరాల్లోను పరిష్కరించబడ్డాయనీ నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంలో రెవిన్యూశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పి. జనార్దనరావు గారు తెలిపారు.

హింగోలీ తాసిల్దారుపై చేయబడిన ఆరోపణలను కలెక్టరు, అసిస్టెంటు కలెక్టర్లు విచారించి తాసిల్దారు చట్టవిరుద్ధంగా ఎట్టిపత్రాలు ఇవ్వలేదని తేల్చినట్లాయన మరొప్రశ్నకు జవాబిచ్చారు. ఋణపరిష్కార సంఘసభ్యుల సిటింగ్‌ఫీజు తగ్గింపువిషయం ఆలోచనలో లేదని కూడా ఆయన తెలిపారు.

గద్వాల సంస్థానానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ డిప్యూటీమంత్రి యీవిషయాలు తెలియజేశారు:

సంస్థానం రద్దుపరచబడిన తర్వాత గద్వాల సంస్థానానికి చెందిన 22 భవనాలను జాగీర్ అడ్మినిస్ట్రేటర్ ఆధీనంచేసుకున్నారు. పబ్లిక్ పార్కు మాత్రం స్వాధీనపరచుకోలేదు. తర్వాత ఆపార్కును జాగిర్దారు తొలగించివేసి అన్నదానాన్ని ఒకసినిమాహాలుకంట్రాక్టరుకు కిరాయికిచ్చారు. సంస్థానం పబ్లికుమార్కెట్టును ప్రభుత్వం తీసుకొన్నది. సంస్థానమున్నరోజుల్లోగద్వాలమున్సిపాలిటీవారు పబ్లిక్‌పార్కు నిర్వహణకు ధనం లేక్క తిరిగి సంస్థానం ఆధీనంచేశారు. సంస్థానం వారు పార్కును తీసుకొని రేడియోసమస్యపాలిటీకి ఇచ్చివేశారు. సంస్థానాలీకరణ సందర్భానికి యీపరిస్థితిలో ఉంది. పోలీసువర్య తర్వాత పార్కు చుట్టూగోడకట్టబడి కొంతభాగం సినిమాహాలుకు కిరాయి కీయబడింది. 1954 లో తహసీల్‌వారు విచారణలు జరిపి ఆస్థానం ప్రభుత్వాధీనమని తేల్చారు. ఇప్పుడు స్థలంలో ఉన్నవారిని తొలగించడానికి గద్వాల మహారాణి వారసులు యీస్థలాన్నికై వసూలుచేసిన కిరాయను తిరిగి ఇస్తించడానికి కలెక్టరేట్ ద్వారా ప్రయత్నాలు సాగుతున్నాయి. తేరుమైదానం కూడా తిమదేనని జాగిర్దారు అన్నారు గాని చివరకు ప్రభుత్వమే దాన్ని వశం చేసుకుంటుంది.

గ్రామపునర్నిర్మాణ శాఖామంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ ఒక సభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ ఆస్తుల కొరకు కరీంనగర్‌లోని ప్రయివేటు భూమికమిషనరు సహకార సంస్థ నుండి 102, సుల్తానాబాద్ సంస్థనుండి 101 దరఖాస్తులతోపాటు మొత్తం 688 దరఖాస్తులు సహకారకేంద్ర భూమి కమిషనరు బ్యాంకుకు చేరాయనీ, 470 దరఖాస్తులు మంజూరయ్యాయనీ వీటిలో 174 కరీంనగర్‌వి అని తెలిపారు.

మరి ఇతరప్రశ్నలకు అయా మంత్రులుఇచ్చిన సమాధానాల వల్ల యీక్రింది సమాచారం తెలిసింది:

1951 మార్చి 11న పారిశ్రామిక కోఆపరేటివ్స్ ఫెడరేషన్ నమోదు అయింది. ప్రభుత్వంహామీరు.25 లక్షల బాటాలు కొన్నది. 1952,53లో ఫెడరేషన్ నిర్వహణకై ప్రభుత్వం కల్దారు 42433-13-5 లు సబ్సిడీ ఇచ్చింది. కళాకారులను, చిన్నరకం పరిశ్రమల్లోని వర్కర్లను ప్రోత్సహిస్తూ వారికి ఆస్తులద్వారా అభివృద్ధికి మార్గాలు చూపి సహకార సంఘాలేర్పాటు చేసేందుకు యీ ఫెడరేషన్ స్థాపించబడింది.

రాష్ట్రంలోని అనుకత్రులకున్నట్లు చేయబడినట్లోలో మైసిన్ 8 లువరు. 22538, స్ట్రెప్టామైసిన్ విలువరు. 41294, రు. 1018.8 విలువగల పెన్సిలిన్, రు 10438 విలువగల ఆరోమైసిన్‌కూడా సప్లయి అయ్యాయి. నాందేడ్ జిల్లాలో 3400, కుష్ఠువ్యాధి పీడితులున్నారు.

[ఎ-ఎన్ఎస్]

పబ్లిక్ అకౌంట్స్, ఆడిట్ రిపోర్టులు

అసెంబ్లీలో ఆర్థికమంత్రి ప్రతిపాదన

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

1950-51 సంవత్సరపు ప్రభుత్వ ఖర్చు పద్దులపై పబ్లిక్ అకౌంట్స్ కమిటి నివేదిక, 1952 సంవత్సరపు ఆడిట్ రిపోర్టు రాష్ట్ర ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్ చేశారు సభముందు ఉంచబడినవి.

ఇవి ప్రభుత్వ వివిధ శాఖలఖర్చు పద్దులలో లెక్కలోపాల అందిచ్చుటకే తెస్తున్నవి. కొన్ని సందర్భములలో వ్యయంపై తనకంట్రోలు లేకుండాఉండెను.

ఆడిట్ అంటేతో ప్రభుత్వశాఖల లెక్కలకు కొన్ని సందర్భములలో పొందుతియుటలేదు. లెక్కల అంగీకరించుట విషయ వివరణచేయుటలో ఆలస్యముచేయబడిన కేసులు గూడా కొన్నిగలవు.

ఖర్చుకు చేయడంలోను లెక్కల చూపడంలోను లోపహితంగాఉండాలని ఆర్థికశాఖ ఇతరశాఖలకు తాకీదులపంపినా ఆశాకీసు తనుతిధముగా అమలు జరుగలేదు.

అయాస్కీములకు లేక పనులకు అమోదింపబడే వ్యయంకన్నా ఎక్కువగ ఖర్చు చేయుటకు క్రమపరచుటకు శాసనసభ తనపర్యవ్య తీసుకొనవలెనని అకౌంట్స్ కమిటీ సూచిస్తున్నది. ప్రభుత్వపు పెక్కుశాఖల ఉద్యోగులు ఈతిరిగే వ్యయంకై సస్లీమెంటరీ అప్రోప్రియేషనచట్టంక్రింద శాసనసమోదాన్ని పొందవలసిన అవసరాన్ని గుర్తించుటలేదుఅని గూడా ఇది తెలుపుచున్నది. ఈ అధికారుల కార్యవర్గ అమోదాన్ని పొందుటలో నే తృప్తిపడుచున్నారు.

పోలీస్‌శాఖ దాని అధికారుల పెట్రోలు బిల్లులు చెల్లింపుకు క్రమపరచాలని అందుకు అవసరమైన కొన్నినిబంధనలు చేయవలెనని పబ్లిక్ అకౌంట్స్ కమిటి సిఫారసు చేయుచున్నది. ప్రయివేటు సంస్థలకు వ్యక్తులకు పెద్ద మొత్తాలను అప్పుఇచ్చుటలో న్యాయి రక్షణలు తీసుకొనవలెనని పోయిచ్ పత్రికలకై ఇచ్చిన మొత్తం కొట్టివేయవలసివస్తున్నదని తెలుపుచున్నది. పి. డబ్ల్యు. డి. శాఖ ఆర్థికసంవత్సరం ఆఖరయ్యేముందుగా కాంట్రాక్టర్లకు డబ్బు చెల్లింపరాదని ఈకమిటి సలహా ఇస్తున్నది. అవసరాలకని ముందుగానే డబ్బు తీసుకోవడంవల్ల మోసంకాకపోయినా పెక్కు అక్రమాలకు మార్గం ఏర్పడుతున్నదని తెలుపబడుతున్నది.

1954 మార్చిలో అసెంబ్లీకి పంపుకొండిన పబ్లిక్ అకౌంట్స్ కమిటి లో ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్ శ్రీ ఎల్. పూర్ణచంద్ర, బుచ్చయ్య, రతన్‌లాల్ కొటేచా, లింబాజీ, ముక్తాజీ, శివనన్న గౌడ, నయ్యూద్ అల్తాఫ్ హుసేన్‌లు కలరు. [యు. పి. ఐ, ఎ.ఎన్.ఎస్]

గృహనిర్మాణ బోర్డు

స్థాపనకై రాష్ట్రఅసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్రంలో గృహవసతిసౌకర్యాల విస్తృతం చేయుటకు స్థానికస్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్కోటే నేడు రాష్ట్ర శాసన సభలో ఒకబిల్లును ప్రతిపాదించారు. గృహనిర్మాణ పథకముల అమలు పరచుటకు ప్రభుత్వముచే ఒక హౌసింగ్ బోర్డును ఏర్పరచుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. దీని ఇతర పనులేవనగా గృహనిర్మాణ పరికరాల స్థిరీకరణ, సులభతరముగా చేయుట, గృహనిర్మాణమునకు అవసరమగు భాగాల ఉత్పత్తి, పరిశోధనల నిర్వహణ, పాదుపుగా గృహనిర్మాణానికి నూతన పద్ధతుల అవలంబించుట, గృహనిర్మాణములో శిక్షణ నిచ్చుట మొదలగునవి.

గృహనిర్మాణమునకై తీసుకొనబడు ప్లాట్లకు నష్టపరిహారమును నిర్ణయించుటకు ఈ సందర్భంలో ఉన్నత న్యాయస్థాన విచారాల విచారించుటకు ఇద్దరు అధ్యక్షులు ఒక చైర్ మెన్‌తో కూడుకొన్న ట్రిబ్యూనల్‌ను ఈ బిల్లు ఏర్పరచుటకు ప్రతిపాదిస్తున్నది.

ప్రభుత్వంపై శేషజేబాల [కొట్టివేత] బిల్లును హోంమంత్రిందూ నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు.

(యు-పి-ఐ)

అంచనాల కమిటీ అకౌంట్స్ కమిటీలు

సభ్యుల పేర్ల ప్రకటన

హయిద్రాబాదు, ఏప్రిల్ 12

అంచనాలకమిటీ మరియు అకౌంట్స్ కమిటీల సభ్యుల పేర్లను నేడు స్పీకర్ ప్రకటించారు.

అంచనాల కమిటీ:- గోవిందరావు, వీరేంద్ర పాటిల్, వి. వి. రాజు, శరణగౌడ, వి. డి. దేశ్‌పాండే, ఎ. వెంకటరావు ఘోరే, పాషాహాజీ దేశం;

అకౌంట్స్ కమిటీ:- మహమూద్ అలీ మూనని, ఎల్. కె. ప్రోఫ్, రతన్‌లాల్ కొటేచా, ఎమ్. బుచ్చయ్య, రాజిరెడ్డి, నయ్యూద్ అల్తాఫ్ హుసేన్.

(ఎ. ఎన్, ఎస్.)

ఎయిర్ ఇండియా విమానప్రమాదం

ఆరుగురు బ్రతికి బయటపడినటుల రేడియో వార్త

సింగపూర్, ఏప్రిల్ 12

సోమవారంనాడు సముద్రములో కూలిపడిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సూపర్ కాన్స్టలేషన్ "కాశ్మీర్ ప్రిన్సెస్" యొక్క ముగ్గురుపైమానికులు నేడు పగలు రెండు గంటల ముప్పదినిముషములకు డాంపియర్ అను నౌకరక్షించినదని, వీరు స్వల్ప గాయాలతో విమాన ప్రమాదంనుండి బ్రతికి లయటపడినారని రేడియోసమాచారం తెలుపుతున్నది.

వీరు ముగ్గురు సెండ్ బ్యాదీవిపై గన్‌టంగ్ గ్రామంలో కాన్పించారు. ఈ రేడియోసమాచారం ఈ ప్రమాదము నుండి మరి ముగ్గురు బ్రతికి ఉండవచ్చునని తెలుపుచున్నదికాని వారి జాడ ఇంకా తెలియరాలేదు.

డాంపియర్ నౌక ద్వారా తేలిన ఈ ముగ్గురు పైమానికులు క్యాప్టెన్ దీక్షిత్ ఫస్టు ఆఫీసర్, జె. సి. బాతక్, ఫ్లైట్ నావిగేటర్, కార్నిక్ గ్రౌండ్ ఇంజనీర్.

హాంకాంగ్‌నుండిజాకార్తాకువెళ్ళుతూ కూలిపడిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానం బోర్నియోకు ఎశ్చిమానగల పెడా న్యో దీవికి నాలుగుమైళ్ళదూరంలో ఇడినదని ఇక్కడికి చేరినవార్తలు సూచిస్తున్నవి. కొందరు జాలరులకు ఈ విమానానికి సంబంధించిన ఒక కేసు, కొన్నిడాక్యుమెంట్లు లభించినవి.

ఈ విమానప్రమాదానికి గురియైన వారిని ఇంకా పెనకడం జరుగుచున్నదని నేడు ఢిల్లీలో భారత సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ జనరల్ ఎల్. సి. జైన్ తెలిపాడు.

సింగపూర్‌కు 250 మైళ్ళు ఈశాన్యాన గ్రేట్ నాటోనాదీవిపక్క కూలిపోయిన ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ విమానం కనుగొనబడినదని రాయల్ ఎయిర్ ఫోర్స్ ప్రధానకార్యాలయంవారు ప్రకటిస్తున్నారు. ఈవిమానంలో ఇబ్బంది ఏర్పడుటవల్ల తప్పనిసరిగా క్రిందకి దిగవలసివచ్చినదని దీనిలోని ప్రయాణీకుల సామాను కొంతి కొట్టుకొనిరాగా కాన్పించినదని బొంబాయికి అందిన ఒక ధృవపడని వార్త తెలుపుచున్నది. ఈ విమానపు గౌండు ఇంజనీర్ కార్నిక్ వివాహం ఈ నెల 19 వ తేదీన జరుగవలసియుండెను.

భారత ప్రభుత్వ సంతాపం

భారతప్రభుత్వం ఈ ప్రమాదానికి లోనయిన వారి బంధువులకు ఆ దేశ ప్రజలకు ప్రభుత్వాలకు గాఢ సంతాపాన్ని తెలుపుచున్నది. ఈ సంఘటననుగూర్చి క్షుణ్ణంగా విచారణదీయబడగలదని తెలియబడుచున్నది. ప్రభుత్వ కమ్యూనికేషన్స్ మంత్రాంగం ఈ సందర్భములో ఒక ప్రకటనను చేసినది.

భారత కమ్యూనికేషన్స్ మంత్రి జగ్‌జీవన్‌రాం పైనీస్ ప్రధాని చౌ ఎన్ లైకు ఒక సంతాప సందేశాన్ని పంపుతూ ఇలా తెలిపారు.

"కాండాంగ్ పైనీస్ ప్రతినిధివర్గాన్ని తీసుకొని వెళ్ళుతున్న ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానప్రమాదానికి లోనయినందున గాఢసంతాపాన్ని తెలుపుకున్నాము. ఈ ప్రమాదంలో కొందరు ప్రతికినటుల తెలియుచున్నది. వీరినిరక్షించుటకు అన్ని ప్రయత్నాలు చేయబడగలవు.

[యు- పి- ఐ]

పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ

కార్యదర్శిగా శ్రీకొత్త రఘురామయ్య ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

లోకసభ సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్య, డా॥ రామను ఖాగ్‌సింగ్‌లు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శులుగా వచ్చే సంవత్సరానికి ఎన్నికయినారు. రాజ్యసభ సభ్యుడు శ్రీ అమర్‌నాథ్ అగర్‌వాల్ పోటీ లేకుండా లోగడనే కార్యదర్శిగా ఎన్నికయినారు.

ఇంతకుముందు కార్యదర్శులుగా ఉంటుండేవారిలో శ్రీ ఆర్. వెంకట్రామన్ ఓడిపోయారు. శ్రీ అవధేశ్ ప్రసాదసింహ పోటీచేయలేదు.

మౌలానాఆజాద్ తిరిగి ఉపనాయకుడుగా ఏకగ్రీవంగా యున్నికయినారు. ఎన్నికల ఉప సంఘంలో శ్రీ ఎం.ఎల్. స్వాదీ, డి.సి. శర్మ, పి.జి. బూవా ఉన్నారు.

చెరకు ఉత్పత్తిదారుల ఊరేగింపు

నిజామాబాదు, ఏప్రిల్ 12

జహీరాబాదు చెల్లించనందుకు నిరసనగా 350 మంది చెరకు ఉత్పత్తిదారులు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఊరేగింపుగా వెళ్ళారు. సోషలిస్టుల ఆధీనములోగల చెరకుఉత్పత్తిదారుల సంఘాయితీ తరఫున జరిగిన ఈ ఊరేగింపుకు శ్రీ బి.ఆర్. రెడ్డి నాయకత్వం వహించారు. ఈ ప్రదర్శనం శాంతియుతంగా అయ్యింతరువాత అదేరోజు సాయంత్రము వెల్లించి వేయబడింది.

నిరుద్యోగ కమిటీ నివేదికపై అసెంబ్లీ చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 12

నిరుద్యోగ కమిటీ నివేదికను పరిశీలించాలని శ్రీ సయ్యద్ అక్బర్ హుసేన్ తీర్మానాన్ని ఏప్రిల్ 15 వ తేదీన రాష్ట్ర శాసనసభ పరిశీలనకు వస్తుందని తెలుస్తున్నది.

మోటారు తిరగబడి ఒకని మరణం

జబల్‌పూర్, ఏప్రిల్ 12

జర్కాడెకు 55 మైళ్ళ దూరంలోగల జబల్‌పూర్ - విశాఖపూర్ రోడ్‌లో ఒక మోటార్‌ట్రక్ తిరగబడగా ఒకరు చనిపోయాడు.

ఈ ట్రక్‌లోని క్లీనర్ మరియు డ్రైవరు తమ ప్రాణాల్ని నిలుపుకోవడానికాను ఉరికి ఎదురుగా వచ్చే ఎడ్లబండి ఢీకొనకుండా తప్పించుకొన్నారు. కానట్రక్ క్లీనర్‌పై చుట్టుకొనిపోయి అతని ప్రాణాన్ని తీసివేసింది.

వివాహం

హైదరాబాదు, ఏప్రిల్ 11

కేంద్ర ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (హైదరాబాదు) శ్రీ వెంకటవరద అయ్యంగార్ కుమార్తె సౌ॥ విజయ వల్లికి తంజావూరు రిటైర్డు హెడ్‌మాస్టర్ శ్రీ ఎస్. రాఘవాచారి అయ్యంగార్ కుమారుడు శ్రీనివాసరాఘవన్‌కు వివాహం వైభవంగా నిన్న యిక్కడి జరిగింది. మంత్రులు ఉన్నతాధికారులు అనేకులు హాజరయినారు.

ఉస్మానియాదవఖానా, మరియు సరోజినీ దేవి హాస్పిటల్ ఇతరడాక్టర్ల సంప్రదింపుల కంటపరీక్ష నెంబరుకు క్షిష్టతలోనాల్లవంతులక్కువ వన్నెండుగంటలలోపల తయ్యారు కాగలవు



మేనేజరు మోహమ్‌లేకరఖానా
డాక్టర్ యస్.ఎం.లుఖ్మాన్‌గారు
కండ్లపరీక్షలో స్పెషలిస్టు
సుల్తాన్‌బజార్. హైదరాబాద్-దక్కన్.
ఫోనెం. ——5277

:—హెడ్ ఆఫీసు:—
"జనతా ఆప్టిషన్స్"
నిజాంపాహిరోడ్
హైదరాబాదు—(ద)

శ్రీ శుభకృత్ సం॥ చైత్ర బ॥ పంచమి
రా. 9-49 మూల 8-53
ఉ. వ. 7-15 మొ. 9-1 వ.
రా. వ. 11-7 మొ 12-53వ.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఏప్రిల్ 13
బుధవారము

టాండన్ వ్యవహారం

పార్లమెంటులో జరిగిన టాండన్ వ్యవహారం ఒక విచిత్రరూపాన్ని దాల్చినది. పార్టీవిప్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఓటుచేయుట, అటు తరువాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా నిచ్చుట, రాజీనామా అవసరం లేదని పండిత నెహ్రూ స్పష్టపరచుట—ఇవన్నియు వింతగా కానవస్తున్నవి. ఇరువురూ అగ్రనాయకులే కాబట్టి యీ విధంగా ప్రవర్తిస్తున్నారేమోనని స్ఫురిస్తుంది. కాని యీ విధమైనఆచరణ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్థాపించుటకు తోడ్పడునా లేదా యన్న ప్రశ్నకు సమాధానం కనిపెట్టవలసి యున్నది.

ఈ మధ్య లోకసభలో కాంగ్రెస్ సభ్యుడైన శ్రీ గోవిందదాస్ ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై జరిగిన చర్చ, పండిత నెహ్రూ వ్యతిరేకత, శ్రీ గోవిందదాస్‌తో పాటు శ్రీ టాండన్ ఉద్రేకపూరితమైన వివాదంలో పాల్గొని చివరకు పార్టీకి వ్యతిరేకంగాఓటుచేయుట అందరూ యెరిగిన విషయాలే. చర్చ సందర్భంలో శ్రీ టాండన్ మరియు పండిత నెహ్రూ యిరువురున్ను కొంత ఆవేశపూరితులై వాదించినట్లు స్పష్టపడియుండెను. గోవధ నిషేధ సమస్యపై అంత ఆవేశం అవసరంలేదేమోనని లోచింది. అటు తరువాత శ్రీ టాండన్‌కు వ్రాసినజాబులో పండిత నెహ్రూ యీ సమస్యపై తమ అభిప్రాయాలను స్పష్టపరచియున్నారు. గోవధ నిషేధాన్ని శాసన మేర్పడవలెనని విశ్వసించే టాండన్ ధైర్యాన్ని కనబరచినాడని చెప్పకతప్పదు. విశ్వాసంవల్లనైతేనేమి, ఆవేశంవల్లనైతేనేమి పార్టీ విప్‌కు వ్యతిరేకంగాఓటుచేసిన శ్రీటాండన్ రాజీనామాను సమర్పించి ప్రజాస్వామ్య సూత్రాలను బలపరచినాడు. అయితే రాజీనామా అవసరంలేదని పండిత నెహ్రూ చెప్పుట ప్రజాస్వామ్య విధానానికి కొంత వ్యతిరేకమేమోనని అనుమానము కలుగకమానదు. శ్రీ టాండన్‌వంటి వ్యక్తి కాంగ్రెస్‌నుండి విడిపోవలెనని యెవ్వరూ కోరరు. కాని పార్టీవిప్‌ను యెదిరించిన తరువాతకూడ పార్టీలో నుండవచ్చునను వాదన రాష్ట్రీయ శాసనసభలలో పేచీ తెచ్చిపెట్టవచ్చును. ముఖ్యంగా కాంగ్రెసుపార్టీకి అల్పమైన మెజారిటీయున్న స్టేట్లలో మంత్రివర్గం యెల్లప్పుడు ప్రతిపక్షాలలో మాత్రమేగాక పార్టీ అనుయాయులలో గూడ భయపడవలసి యుండెను.

ఉదాహరణానికి ప్రభుత్వం విధానంలో వినుగు కొందిన పదిమంది శాసనసభ్యులు హైద్రాబాద్‌వంటి రాష్ట్రములో యిబ్బందికి దారితీయవచ్చును. ప్రస్తుతం పంజాబులో ప్రతిపక్షాలవారు విద్యామంత్రిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించినారు. వారికి కొందరు కాంగ్రెస్‌వారుల ప్రోత్సాహమున్నట్లు చెప్పబడుచున్నది. సదరుతీర్మానం చర్చకు వచ్చినపుడు కొందరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రతిపక్షాలతో నేకీభవించవచ్చునా? అట్లుచేసి కూడ వారు పార్టీ సభ్యులుగా నుండగలరా? ఈ ప్రశ్నలను కేంద్ర పార్లమెంటరీబోర్డువారు ముందుగానే ఆలోచించుట అవసరం. శ్రీ శంకరరెడ్డి వ్యతిరేకంగా ఓటు చేయుటవలన ఆంధ్రప్రభుత్వం పడిపోయింది. అతను క్రమశిక్షణచర్యకు గురియైనాడు. క్రమశిక్షణ వ్యవహారాలు వ్యక్తుల గొప్పదనాన్ని బట్టి నిర్ణయమగునా?

భిక్షుక సమస్యా పరిష్కారం

తిరువాన్కూర్‌లోని ఒక మున్సిపల్ కౌన్సిల్ సాధించిన విజయం

భారతదేశాన్ని తీసికొన్న పెద్ద సమస్యలలో బిచ్చగాళ్ళ సమస్యఒకటి. బిచ్చగాళ్ళులేని పూరంటూ, పుంటే అదే స్వర్గమనీ అనేక శతాబ్దాలుగా కలలోయనం జరుగుతూంది. అటువంటి కల నిజమైనపూరు కొట్టాయం. ఇది తిరువాన్కూరులోనుంది. యీ పూళ్ళో శుభమైన కారురోడ్లమీద ఎంతమంది బిచ్చగాళ్ళు కానపించేది. ప్రజలు ఈడిచి లేకుండా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు.

అయితే ఇ తరుచుందు కొట్టాయం లోకూడా అనేకమంది బిచ్చగాళ్ళుండేవారు. ఇక్కడికి సమీపంలోఉన్న కొంత ప్రాంతాలలో రేయాకు, రబ్బరు, మిరియం, ఏలకులతోటలు 1930 నుంచి వృద్ధియైన తరువాత కొట్టాయంలో బిచ్చగాళ్ళ సంఖ్య ఎక్కువయింది. అడుక్కుతినడమే అవధిగా పెట్టుకున్నవాళ్ళు అనేకమంది బిచ్చపడ్డారు.

కాని కొట్టాయం మిగతా నగరాల వంటిది కాదు. ఆ పురవాసులు యీ బిచ్చగాళ్ళ సమస్యను ఎట్లా పరిష్కరించుకోవాలని 1940లో నిశ్చయించుకున్నారు.

అప్పట్లో కొట్టాయం పురపాలక సంఘాధ్యక్షులు అంచెరిల్ జార్జి. మున్సిపల్ కౌన్సిల్‌వారు భిక్షుక సహాయ కేంద్రం నెలకొల్పారు. దానికి మున్సిపాలిటీవారు ధనసహాయం చెయ్యకపోయినా, ప్రభుత్వ సహాయాన్ని సంపాదించారు. ప్రయివేటుగా విరాళాలు సేకరించారు.

ఈ కృషికి విద్యార్థులు ఎక్కువగా తోడ్పడ్డారు. నగరంలో మొత్తం ఎంతమంది ముష్టివాళ్ళున్నారో లెక్కలు తీశారు. దృఢకాయులైన ముష్టివాళ్ళను ఆశ్రమంలో ఒక్కచోట వంచి పనిచెయ్యాలన్నారు. లేక, కొట్టాయం వదిలి వెళ్ళిపొమ్మన్నారు.

కొట్టాయానికి దగ్గరలోవున్న ఒక కొండదగ్గర ఈ కేంద్రాన్ని నెలకొల్పారు. క్షణం అంతరంతక ఎక్కువగా వచ్చినకొద్దీ ముష్టివాళ్ళను పాకలు తీసివేసి, పెంకులిళ్ళు కట్టించారు. వాటిలో ముష్టివాళ్ళు ఎండకాళ్ళ, వానకాళ్ళ లేకుండా వున్నారు.

ఈవిధంగా ఆ కేంద్రంలో మొట్ట మొదట 250మంది అభాగ్యులను శుభమైన ఇళ్ళలో తిండి, బట్ట యిచ్చి పోషించారు. అయితే వీళ్ళందరూ తిరుగుతూ తాము వచ్చిన బిచ్చగాళ్ళు కాదు. మున్సిపల్ కౌన్సిల్‌వారుఇంత నిమిత్తం తీవ్రంగా దర్యాప్తు తీసుకోవలసివచ్చింది. కొందరు ముష్టివాళ్ళను ప్రోద్బలం చేసి దీనిలో పెట్టారు. ప్రజలు ముష్టిపెట్టడం మానివేశారు. ఇన్ని విధాల చర్యలు తీసుకొంటేగాని పని జరగలేదు.

ముష్టి యెత్తుకొనడం కొందరికిలాభసాటిగా కనపించడంచేత అటువంటి ముష్టివాళ్ళు ఈ కేంద్రంలోకి రావడానికి ఇష్టపడలేదు. ఏమైనా, కొంతకాలానికి ముష్టివాడు ఎక్కడైనా కనపించేసరికి అక్కడి ప్రజలు ఈ కేంద్ర కార్యకర్తలకు అతనిని అప్పగించేవారు. కేంద్రంలో అతనికి తిండి, బట్టయిచ్చి పోషించడమేకాక పనికూడా కల్పించేవారు. తత్ఫలంగా చర్యలు తీసుకొన్న తరువాత 1950లో మున్సిపల్ కౌన్సిల్‌వారు భిక్షుక వృత్తిని నిషేధిస్తూ తీర్మానం చేశారు.

భిక్షుక సహాయ కేంద్రములో ఎవరు ఏపని చెయ్యాలనో అవసరమైనట్లు. కొందరు వృత్తివిద్యల శిక్షణ నిపుణులను జీతాలిచ్చి నియోగించి, తగిన వాళ్ళకు పనులు నేర్పిస్తున్నారు. ఈ పనులన్నింటికీ సహాయపడే వాలంటీర్లు కూడా వున్నారు- ఇలాగ పనులు చేస్తున్న బిచ్చగాళ్ళకు ఉత్సాహము కలగడానికై రోజు ఒకటికి అణాపైన నాలుగణాల వరకు యిస్తూంటారు. ఏ పనులు చెయ్యలేనివారిని పేరే గృహములో పోషిస్తూంటారు.

ఇలాగ పనిచేస్తున్న వారిలో నిపుణతయిన వ్యక్తికి ఏదో ఒకవరి కేటలోనో, ఒకరియింట్లోనో కాపరి చూపిస్తారు. ఒకసారి పనిపాటులకు అలవాటుపడి, తిరిగి భిక్షుకవృత్తికి దిగినవారు లేరనే చెప్పవలె. ఇటువంటి వారిని సంఘంలో గౌరవంగా చూస్తారు. కొట్టాయం ప్రజలు ఈ విషయంలో తమ బాధ్యత గుర్తెరిగినవారు.

ఈ సహాయకేంద్రంలో తివాచీలు, కర్రసామానులు, చాపలు, బట్టలు మొదలయినవి తయారు చేస్తున్నారు. మూడేకరాల నేలలో కర్రపెండలం కూడా పండిస్తున్నారు వీరు.

భిక్షుక సహాయ కేంద్రం లోని పిల్లలు ఒకబడిలో చదువుకుంటారు. ఇక్కడ వీరికి ముష్టియెత్తుకొనడం ఎంతసేపటికయిందో, కాయకష్టంచేసి సంపాదించుకొనడము యెంత గౌరవమయిందో కూడా బోధిస్తూ, విద్యార్థులయిన పాఠాలు పాఠిస్తారు. ఇతర పాఠశాలల్లో లాగే ఇక్కడ కూడా వీరికి చదువను, వ్రాయను మొదలైనవి విషయాలలో విద్యాబోధ జరుగుతూ ఉంటుంది.

భిక్షుక సహాయం కేంద్రం కమిటీ అధ్యక్షుడు అంచెరిల్ జార్జిజాన్ యీ కేంద్రాన్ని స్వయంపోషకం చెయ్యాలని అందునిమిత్తమై ఆయన పలువిధాల కృషిచేస్తున్నారు.

భిక్షుక సమస్యా పరిష్కారంలో ఆయన అమోఘ కృషిచేసిన ఫలితముగా ఆయన్ని అంతర్జాతీయ సాంఘిక సమావేశానికి ఇండియా ప్రతినిధిగా పంపారు. ఇది 1954లో టోక్యోలో జరిగింది. ఆయన ఆ సమావేశం ముగిసిన తర్వాత అమెరికాకు వెళ్ళి రెండు నెలలున్నారు. అమెరికాలో సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు ఏ విధముగా జరుగుతాయో తక్కువగా పరిశీలించి వచ్చారు.

గోవాపట్ల భారత ప్రభుత్వ వైఖరి మారాలి

ప్రజా సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నిన్న ఇక్కడ మూడు రోజుల సమావేశాన్ని ముగించివేసిన ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం గోవా విషయంలో తన విధానాన్ని మార్చుకొని ఎక్కువ ఉపయోగకరమయిన పద్ధతిని అవలంబించాలని భారతప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

గోవన్‌లపట్ల తమ కర్తవ్యాన్ని గుర్తించి ఈక్లిష్ట సమయంలో వారికి అన్నివిధాల సహకరించాలని భారత ప్రజలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

కార్యవర్గ సమావేశంలో ఏకగీవముగా ఆమోదించబడిన ఒక తీర్మానంలో గోవా, డియ్యూ, డామన్ విముక్తికై పోరాడుతున్న గోవాప్రజల్ని అభినందించి ఆ భాగాలు భారత భూభాగంలోనివేనని పేర్కొన్నది. గోవా స్వాతంత్ర్యోద్యమంపై విధింపబడుతున్న కఠిన శిక్షల్ని ప్రస్తావించి పోర్చుగీసు పాలకుల రాక్షస పరిపాలనకు 4 మంది 28 ఏండ్ల వరకు విధించే కఠిన శిక్షలే నిదర్శనాలని ఈ తీర్మానం పేర్కొన్నది.

విముక్తి పోరాటస్థాయి హెచ్చయినందున ఈ ప్రాంతాలలోని పోర్చుగీసు పాలకులు మరింత రాక్షసత్వాన్ని అవలంబించి ఈ పోరాటాన్ని అణచవచ్చునని అందోళనను వ్యక్తపరచినా దీని వలన దేశంలోని లక్షలాది ప్రజలకు సత్యం సంభవించగలదని పేర్కొన్నది. వ్యవసాయధరలు తగ్గగా పారిశ్రామిక ఉత్పత్తులధరలు తగ్గనందున్నూ తత్ఫలితంగా మరీ పెరిగిందనీ, అందువలన పారిశ్రామిక ఉత్పత్తులధరలను కూడా సమాన స్థాయికి తేవాలని అన్నదే ప్రజలకు ఈధరల తగ్గుదలతండి వచ్చే విపత్తుల తగ్గగలవని పేర్కొన్నది.

పీపుల్స్ చట్ట ప్రాతినిధ్యాన్ని పరిశీలించి దానికి తన సవరణ సూచించడానికి కార్యవర్గం ఒక కమిటీని నియమించింది. (యు.పి-ఐ)

నీలోఫర్ ఆసుపత్రి అభివృద్ధి

ప్రభుత్వం రు. 150 వేలు మంజూరు చేసిందని మంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 11

ఆరోగ్యమంత్రి నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ నీలోఫర్ ఆసుపత్రి ద్వితీయ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ నీలోఫర్ ఆసుపత్రిలోని రోగులకు అనుకూలమైన, కనీసపు సౌకర్యాలు కలిగించడానికి నాలుగు లక్షల రూపాయల ప్రభుత్వం రు. 150 వేలు మంజూరు చేసినదన్నారు. మంత్రి తన ఆసుపత్రి మూడు రింటెండెంటు డా॥ హనీఫ్‌ందర్ చేసే కృషికి కోటాన్లు అభినందించారు.

ఇంతకుముందు ఆటలపోటీలు జరిగినవి. అందు బహుమతులు పాల్గొన్నారు. డా॥హనీఫ్‌ందర్ తన ప్రసంగంలో ఆసుపత్రి కార్యకలాపాలన్నిటినీ వివరించారు. నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ వివిధ ఆటలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

ఆయన ఇండియాలో భిక్షుక సమస్యగురించి ఇలా అంటూంటారు.

"నేను ఇండియాలో బిచ్చగాళ్ళ సమస్య వ్యక్తులదాకాలవల్లతీరదు. భారతీయుల సాంఘిక దృక్పథంలో మార్పు వచ్చి, సాంఘిక కార్యకలాపాలకు ప్రాధాన్యమిచ్చే రాజకీయ సంస్థలవల్ల మాత్రమే అది పరిష్కారం కాగలదు.

దారిద్ర్యం: చిరకాలం నిరుద్యోగం-ఇవి రెండూ బిచ్చగాళ్ళసృష్టించే కారణాలలో ముఖ్యమయినవని ఆయన అంటారు.

"పనిచెయ్యడం శుభప్రదం" అనినానం వెరకులాట యనుయాతన" అని ఆయన అమెరికన్ ప్రభుత్వపు కార్మికశాఖ కరపత్రాలలోని ఒకసూక్తిని ఉదాహరిస్తూ వుంటారు.

ఎన్నిరోజులు తిరిగినా ఒకవ్యక్తికి ఎక్కడా పనిదొరకదు. దానితో అతడు విసుగెత్తి, అలసిపోవాలని, బిచ్చమెత్తుకోడానికి బయలుదేరాడు. ఈవిషయాన్నికొట్టాయం కేంద్ర కార్యనిర్వాహకులు గుర్తించినవారు కావడంచేత, వీలైనంత తక్కువదిన వృత్తిపనుల్లో నిపుణులుగా తయారు చెయ్యడానికి, వారికి పనులు చూపించడానికి కృషిచేస్తున్నారు.

కొట్టాయం ఈ విషయములో ప్రతి సంస్థకానికి ఆదర్శప్రాయమయింది. ఆ పురవాసులు అక్షరాలా చేసి చూపిన ఈ ఘనకార్యం తిరికరులకు అనుసరణీయం.

——జయ్‌బోయ్ జోసెఫ్

భూదాన యజ్ఞ ప్రతిజ్ఞ

హైదరాబాద్, ఏప్రిల్ 12

భూదానయజ్ఞసమితి నిర్వాహకులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారిట్లు వ్రాస్తున్నారు:-

"ఆచార్య వినోబాజీ ఆమోదముతో అఖిలభారత సర్వసేవా సంఘంవారు నిర్ధారించిన "ప్రతిజ్ఞ" ఇందు పెంట ప్రకటింపబడుచున్నది. స్థానిక భావములలో అచ్చుచేయించి పంపుటకు వ్యవధి లేదు. భూదానయజ్ఞము ఆరంభమైనతేదీ 18వ ఏప్రిల్ నాటికి ఈ ప్రతిజ్ఞ రాష్ట్రమునుయొక్క మూలమూలకు అందించవలసి వున్నది. కాబట్టి భూదాన కార్యకర్తలందరు మరియు ఆర్థిక విషయములకు తొలగింపకోరు సోదరీ సోదర సేవకులందరును ప్రతిజ్ఞను అందించుటకు మరియు గైకొనుటకు 18 వ ఏప్రిల్ సాయంత్రము అంతటా సమావేశములు జరుపవలయునని కోరుచున్నాను."

ప్రతిజ్ఞ

రాష్ట్రపిత, మహాత్మా గాంధీజీ నాయకత్వమున 15 ఆగస్టు 1947నాడు భారతదేశము నకు స్వాతంత్ర్యము ప్రాప్తించినది. సామూహిక అహింస ద్వారా రాజకీయ స్వాతంత్ర్యమును ప్రాప్తింపజేసుకొనుట ప్రపంచ చరిత్రలో ఉదాత్త సంఘటన- కాపున నయిదు వర్షముల క్రితి భారతీయులనికిని గర్వకారణమగుట సహజమే! ఈ స్వాతంత్ర్య సంగ్రామ సందర్భములోనే ఆర్థిక స్వాతంత్ర్యము మరియు ఆర్థిక సమతా కాంక్షలు ఉత్పన్నములయ్యెను. యిదియును స్వాభావికమే ఎందుకనగా, ఆర్థిక స్వాతంత్ర్యము వినా రాజకీయ స్వాతంత్ర్యము పరిపూర్తి కాజాలదు. దారిద్ర్య నిర్మూలన, సర్వవిధములగు విషమతల లోలంపు, ప్రతి వ్యక్తియందు "ఈ స్వరాజ్యము నాదే" అను భావన- ఇదియే స్వరాజ్యమునకు సరియగు అర్థము:

స్వాతంత్ర్యము లభించినను దారిద్ర్యమింకను నిలదియేయున్నది. కోటానలో అంత అధికమగుచుమార్పు రాలేదు. మరియు ప్రజలు ప్రతి చిన్న విషయమునకు ప్రభుత్వమువైపే దృష్టి నిడుచున్నారు. ప్రజలింకను తమలోనికి నిగ్రహింపలేదు. కాపున యీ దేశ అహింసాత్మక మార్గము ద్వారా దీనిని పరిష్కరించవలయునని ప్రజాసేవకులు ఆలోచించుచుండిరి. ఇట్టి ఆలోచనా ఫలితమే భూదానోద్యమ రూపము దాల్చినది. 1951 అంతమువరకు ప్రతి భూహీనుడు తగినంత భూమిని కలిగియుండవలెననియు, అంతములో భూమి విషయములో స్వామిత్వము రూపుమాసి పోవలెననే నినాదము దేశమంతటను ప్రతిధ్వనించెను.

కాపున యీవద్యాగతియను యిట్టి కార్యక్రమము నెరవేర్పుటకు ప్రతిజ్ఞ గైకొనవలసి నదియు మాన్నమైనది. పేదవారియు కాంతి మార్గముల ద్వారా "పెద్దవారి పెద్దతనమును, చిన్నవారి చిన్నతనమును" తొలగింపజేయవచ్చును. ఈ మార్గముద్వారానే ప్రమాదావస్థ యందున్న విశ్వశాంతికి బలము జేకూర్చవలెను.

కాబట్టి 1957వ సంవత్సరాంతము వరకు అహింసాత్మకముగా భూమి క్రాంతిని సఫలమొనర్పుటకు సాయశక్తులా ప్రయత్నింతుమని స్వతంత్ర భారతమునందలి మేమందరము ("నగరవాసులు, మరియు,గ్రామీణులు,స్త్రీలు పురుషులు') ప్రతిజ్ఞ గైకొనుచున్నాము. ఆ సమయ మానన్నమరుసువరకు మేము విశ్రాంతి గైకొనము. మాకుగల సహాయ సామగ్రులను మరియు శక్తియుక్తులను భూదానయజ్ఞము సఫలమగుటకు వినియోగించెదము. మాకు కల భూమిలో, సంపత్తిలో, గ్రామములో మరియు సమాజములో ఒక భాగమును, దేశమునుయొక్క ఆర్థిక విషయతను తొలగించుటకు, సమర్పించెదము.

ఆంధ్రలో బియ్యం నిల్వలకు గోదాములు

కాకినాడ, మచిలీపట్నం విశాఖపట్నంలలో నిర్మాణం

కర్నూలు, ఏప్రిల్ 12

భారత ప్రభుత్వం బియ్యంనిల్వల కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నంలలో గోదాములను నిర్మిస్తుంది

ఆంధ్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తరఫున 40 వేల టన్నుల బియ్యాన్ని కలిగి ఉన్నది.

ఈ మూడు రేవులపట్టణాలు అవసరమయిన ప్రాంతాలకు బియ్యాన్ని ఎగుమతి చేయవచ్చునని తెలుస్తున్నది.

హైందవ యోగ శాస్త్రం

రోటరీ క్లబ్‌లో శ్రీ వర్సా వెంకటేశ్వర రావుగారి ఉపన్యాసం

హైదరాబాద్, ఏప్రిల్ 12

శ్రీ వర్సా వెంకటేశ్వరరావుగారు రోటరీ క్లబ్‌లో హైందవ యోగశాస్త్రాన్ని గురించి ఉపన్యసిస్తూ యే జటంలోనైనా యోగతత్వం ఒక్కటే నని యోగాభ్యాసానికి సన్యాసాశ్రమమే అనువైనదనుకోడం పొరబాటనీ నిజమయిన యోగులు తమవారిమధ్యన ఉండియే సమాజానికి ఉపయోగయోగ్యమయిన జీవితాలు గడిపారనీ పేర్కొన్నారు. మంత్రయోగ, హఠయోగ, జ్ఞానయోగ, కుండలినీయోగాభ్యాసాల ద్వారా రాజయోగాన్ని సాధించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. కుండలినీయోగం పునాదిగా రాజయోగసాధన నాయిన రేఖాచిత్రాల ద్వారా వివరించారు. కుండలినీ యోగం ద్వారా మానవుడు తన శరీరం మీద సంపూర్ణమైన కంట్రోలును శాస్త్రీయంగా సాధించగలడనీ దానితో అసామాన్య శక్తి లాభమనీ ఉద్బోధించగలవనీ, ఈ శక్తుల నార్జించడమే యోగపరాకాష్ఠకాదనీ, భగవత్సాక్షాత్కారాన్ని పొందాలంటే రాజయోగ అభ్యసించాలనీ శ్రీ వెంకటేశ్వరరావుగారు వివరించారు.

డా॥ ఎస్.పి. రాజు కృతజ్ఞతలు సమర్పించారు.

ఇటీవలగా రోటరీసంస్థవారు "నా భర్త రోటరియన్ కావడంవల్ల నేనెంతో సంతోషిస్తున్నాను" అను విషయంపై నడిపిన వ్యాసరచన పోటీలో అనీ తియాబ్లీకి ప్రథమ బహుమతి, అనీ భంగారికి ద్వితీయ బహుమతి లభించినట్లు రోటరీక్లబ్ అధ్యక్షులు ఆర్. కె. భండారీ ప్రకటించారు.

భువనగిరిలోని ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ భవనంలో రోటరీక్లబ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం ఏప్రిల్ 20 వ తేదీ సాయంత్రం 5-30 లకు జరుగుతుంది. (ఎ.ఎన్.ఎస్.)

క్విమోయ్, మాట్సూ దీవులు

అడ్లాయ్ స్టీవెన్సన్ అభిప్రాయం

బిహార్, ఏప్రిల్ 12

ఫార్మోసా దీవుల్లో యుద్ధవ్యాప్తిని నిషేధిస్తూ అంతర్జాతీయప్రకటన ఒకటి జరగాలనీ; క్విమోయ్, మాట్సూ దీవుల్లో యుద్ధానికి తాను వ్యతిరేకినని, వాటిపై అమెరికాకు అధికారం గాని లేదా ఫార్మోసారక్షణలో వాటి ప్రాధాన్యం గాని లేదనీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు అడ్లాయ్ స్టీవెన్సన్ గతరాత్రి ఒక ప్రకటన చేశారు.

క్విమోయి, మాట్సూదీవుల విషయంలో రిమ్మన విధానం స్పష్టంచేయబడాలని కూడా స్టీవెన్సన్ కోరాడు. గతరాత్రి ఆయన రేడియో ప్రసంగంచేస్తూ దూరప్రాచ్యంలో ఐక్యరాజ్యసమితి ప్రభుత్వపు పెదిరింపు విధానాన్ని విమర్శించారు.

అక్కడి రాజ్యసమితి ఫార్మోసా సమస్య విషయంలో తీసుకోవలసిన చర్యల నాతిడిలా సూచించాడు:

(1) ఫార్మోసా స్థానాని యుద్ధం ద్వారా విముక్తం మార్చడానికి వీలు లేకుండా అమెరికా, అమెరికా మిత్రరాజ్యాలు యు. ఎన్. లో ఒక తీర్మానం తేవాలి.

(2) ప్రజాభిప్రాయము, అంతర్జాతీయ న్యాయము, ప్రపంచ భద్రతలను పరిగణిస్తూ ఫార్మోసా సమస్య శాశ్వత పరిష్కారానికి యు. ఎన్. ఒక పద్ధతిని కనుగొనాలి. [యు.పి.ఐ]

ఇంఫాల్‌లో డా॥ లోహియా అరెస్టు

ఇంఫాల్, ఏప్రిల్ 12

ప్రజాసోషలిస్టు నాయకులు డా॥ రామమనోహర్ లోహియాను 144 వ సెక్షన్‌ను ధిక్కరించిన నేరానికి రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంవద్ద పోలీసులు అరెస్టుచేశారు.

డా॥ లోహియా తదితరులు కాంగ్రెసు కార్యాలయంవద్ద బహిరంగ సభలో ప్రసంగించబోయారు.

మణిపూర్‌లో రద్దయిన శాసనసభకు తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ పి.ఎస్-పి- ప్రారంభించిన సత్యాగ్రహ సందర్భంలో పరిస్థితిని పరిశీలించడానికి డా॥ లోహియా ఇక్కడకు వచ్చారు

పోలీస్‌ట్రాన్స్‌పోర్టు విభాగం

హోంమంత్రి పరిశీలన

హైదరాబాద్, ఏప్రిల్ 12

హోంమంత్రి శ్రీ డి. జయసింహా యీనెల హోంకార్యదర్శి శ్రీ దండ శేషగిరరావు గార్లతోపాటు బెల్లంపల్లి బరుజ్ వద్దగల పోలీస్ ట్రాన్స్‌పోర్టు శాఖను పరిశీలించి త్రోత్త సర్వీసింగ్ ఆటోమాటిక్ ప్లాంటుకు ప్రారంభోత్సవం జరిపారు.

పోలీస్ ఐ. జి. శ్రీ శివజమాల్ లాల్, పోలీసు ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ శ్రీ విద్యాసాగర్ గార్లు వారి నాహ్వానించారు. మంత్రి ట్రాన్స్‌పోర్టు విభాగపు అన్నిశాఖల్లో తిరిగి నూతనంగా కొన్న కారులను పరిశీలించారు.

ఇటీవలగా పోలీసుశాఖ 20 జీపులను, 25 మోటార్ సైకిళ్ళను, 20 లారీలను, 10 ఎయిర్‌కండిషన్డ్ ట్రాన్సిలింగ్ వెహికిల్స్‌లను, కొన్ని టూరింగ్ కార్లను కొన్నది.

ఆరుంధతీయ భవన నిర్మాణం

హైదరాబాద్, ఏప్రిల్ 11

రు. 3లక్షల ఖర్చుతో ఆరుంధతీయ భవనాన్ని నిర్మించడానికి గాను హైదరాబాద్ ఆరుంధతీయ మహాసభ కృషి చేస్తున్నది.

శ్రీ వి.రామారావు, జి.దానయ్య, డి. రాజయ్యలతోనహా ప్రముఖ అణగదొక్కిన తరగతుల నాయకులు ఆంధ్ర కాంగ్రెసు మహాసభ సంకల్పంలో కేంద్ర రవాణాలుమంత్రి శ్రీ జగజీవన రాంజీలని ఈ భవన నిర్మాణానికి ఆయన ఆమోదాన్ని పొందారు.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమాన ప్రమాదం

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నిన్న సౌరవ

మరాట్వాడా అభివృద్ధి

ఈవారంలో ఎం. పిలు,ఎం.ఎల్ ఏల సమావేశం

హైద్రాబాద్, ఏప్రిల్ 12

మరాట్వాడాకు సంబంధించిన పార్లమెంటుసభ్యులు, శాసనసభ్యులు యీ వారంలో సమావేశమై మరాట్వాడా అభివృద్ధినిగురించి 12 మంది సభ్యులు గల అడ్‌హాక్ కమిటీ తయారుచేసిన మెమోరాండాన్ని గూర్చి చర్చిస్తారు.

మరాట్వాడాలో ప్రజాజీవనం ముఖ్యంగా వ్యవసాయంమీద ఆధారపడియున్నదనీ మరాట్వాడాలోని 232438 ఎకరాల్లో 1.8 శాతంకన్న మిగిలినదంతా మెట సాగులక్రింద ఉందనీ, వరదరక్షమైనది 2.7 శాతంది నడనిస్తున్నారనీ అందులో 75 నుండి 80 వంతులదుంది వ్యవసాయదారులేనని యీసంఖ్య అఖిలభారత కర్షక శాతం 53.3 కన్నా ఎక్కువ ఉన్నదనీ యీ మెమోరాండంలో పేర్కొన్నారు. రెండవ పంచవర్షప్రణాళికలో మరాట్వాడాలోని ఖనిజ పారిశ్రామిక సంపత్తులను గురించి సర్వేజరగాలని కోరబడింది.

మరాట్వాడా విశ్వవిద్యాలయం అవసరమనీ మరాట్వాడా విద్యాబోర్డు నిర్మాణం అవసరమని కూడా మెమోరాండంలో ఉంది.

మరాట్వాడా అభివృద్ధికి ప్రణాళికలో సరైనపద్దులు జరుగలే దని, ఖర్చుతం రాష్ట్రజనాభాలో 30 శాతం, మరాట్వాడాలో ఉన్నారనీ కాగా వ్యవసాయానికి 4 శాతం ఇరిగేషన్ ప్రాజెక్టులకు 3-3 శాతం, నాలుగు విద్యాభివృద్ధికి 4 శాతం, పరిశ్రమలకు 0 శాతం, కేటాయించబడిందనీ ఇది రాష్ట్రాభివృద్ధి బడ్జెట్‌లో 0.5 శాతమేననీ యీ మెమోరాండం తెలుపగలదు. మరాట్వాడాకు రెండేరెండు కమ్యూనిటీ వాజెస్టులు, 5 ఎన్. ఇ ఎస్, బ్లాకులు మంజూరీఅయినందున కూడా అసంతృప్తి వెల్లడించబడింది.

(ఎ.ఎన్.ఎస్)



జి. రఘునాథమల్

బ్యాంకు లిమిటెడ్.

హైద్రాబాదు రాష్ట్రములో కెల్ల పురాతన సంస్థ అన్నివిధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైన సర్విస్ సదుపాయము లిచ్చును.

ప్రయాణ సదుపాయములశాఖ, రైలు, ఓడ లేక విమానముల మీద ప్రయాణము చేయుటకు మీకు

అన్ని ఏర్పాటులు చేయుటకు సంసిద్ధులు.

అబిడ్ రోడ్, హైద్రాబాదు.

మధురమైన రుచి, నాణ్యమైన రకము.

పూర్తి విటమినులతో కూడినవి

చాలచౌకధర.

ఎల్లప్పుడు, మాగ్లూస్ బిస్కట్లను వాడండి.

బి. కృష్ణా బిస్కట్ వర్క్స్.

ఎ/11, ముషీరాబాద్ రోడ్: హైద్రాబాద్. (ద)

A. A

గ్రామ పంచాయత్ ఎన్నికలు

మెదక్ జిల్లా మరినాల్లు గ్రామాల్లో కాంగ్రెస్ ఘనవిజయం

హయిద్రాబాదు, ఏప్రిల్ 12

మెదక్ జిల్లా నర్సాపురం తాలూకాలోని 5 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయాన్ని ఆర్జించింది.

పి-సి-సి కార్యాలయానికి చేరినఫలితాలనుబట్టి అత్తమూర్‌లో 6 సీట్లు, కానుకుంటలో 4 సీట్లు శివంపేటలో 5 సీట్లు నుమ్మెదపలలో నాల్గుసీట్లు కాంగ్రెస్ గెలిచింది. శివంపేటలో మాత్రం ఒక్కసీటు కమ్యూనిస్టులకు పోయింది.

కాంగ్రెస్‌వర్కర్లకు నాయకుల హితవు

చిక్కడపల్లిలో 'ఎ' వార్డు వర్కర్ల సమావేశం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

'ఎ' వార్డు కాంగ్రెస్‌వర్కర్లసమావేశం శ్రీ. కె.నరసింహాచార్యులుఅధ్యక్షతన గతసాయంత్రం చిక్కడపల్లిలో జరిగింది. ఈసమావేశంలో ముఖ్యమంత్రి డా॥ బి. రామకృష్ణారావు, హోం మంత్రి డి. జి. బిందూ, రెవిన్యూ మంత్రి కె.వి. రంగారెడ్డి, పి.సి.సి అధ్యక్షులు కె.వి. నర్సింగరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు వాసుదేవ నాయక్‌గార్లు ప్రసంగించారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు వ్యక్తిగతం వర్కర్లు ఎక్కువగా ఆత్మగౌరవము, సంస్థ శ్రేయస్సుగౌరవాలకోసంపాటుపడాలనీ ప్రతిపక్షపార్టీయుపం చర్చ పదాలికలుదేశ సర్వతోముఖనమ గ్రాభివృద్ధిని సాధించుటలకు కాంగ్రెస అయినప్పుడు అనుటనకు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో సహకరించాలనీ అన్నారు. పరిపాలనావిషయాల్లో అక్రమాలు పనున్నా ఉంటే తీర్చుకోడానికి ప్రజలతో సంబంధాలు పెంపొందించుకోడానికి యిట్టివన్నీ వేళాలు తరచుఅవసరమనీ శ్రీ డి.జి. బిందూ అభిప్రాయపడ్డారు.

శ్రీ రంగారెడ్డిగారు మాట్లాడుతూ ప్రతివర్కరు తానుచేసినకృషిని సాధించిన ఫలితాలనుగూర్చి సమీక్షించుకోవాలనీ అలాగే మంత్రులుకూడా కృషిని సమీక్షించుకోడం అవసరమనీ అన్నారు.

పదవుల్లో ఉండాలని కాంక్షించే కొద్దిమంది మాత్రమే కాంగ్రెస్ సభ్యత్వం పరిమితమై ఉండరాదనీ వర్కర్లు కాంగ్రెస్ సభ్యత్వాన్ని అధికంచేయడానికి కృషిచేయాలనీ పి.సి.సి. అధ్యక్షులు శ్రీ కె.వి.నర్సింగరావుగారు తెలిపారు. ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యానికై ప్రభుత్వం కొలిపథాల ప్రయత్నిస్తున్నదనీ సాంఘిక స్వాతంత్ర్యాన్ని ప్రజలు తామే సాధించుకోవాలిగాని శాసనాలద్వారా సాధ్యంకాదనీ, కుల మతవర్గ వర్ణవివక్షతలతో లగిలిపడంలో కాంగ్రెస్ వర్కర్లు బాధ్యతకలిగి పని చేయాలని కూడా అయన కోరారు.

ప్రజల కష్టనష్టాలను తొలగించడానికి ప్రతికార్యకర్త పనిచేయాలని శ్రీ వాసుదేవనాయక్ అన్నారు.

అధ్యక్షతవహించిన శ్రీ నరసింహాచార్యులగారు కాంగ్రెస్ కార్యకర్తల్లో క్రమశిక్షణ, సక్రమ భావుకతఉండి పాదు సోమరిపోతుతత్వం సమాజసేవకు పనిచేయాలని ఉద్బోధించారు.

(ఎ.ఎన్.ఎస్)

అనంతబాల ఆశ్రమం

హైద్రాబాద్, ఏప్రిల్ 12

అనంతబాలిక బాలక ఆశ్రమంఅనే అనాథ శరణాలయం హయిద్రాబాద్ ప్రభుత్వంచే హయిద్రాబాద్ సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం నెం. 1 ద్వారా 1955 మార్చి 21వ తేదీన రిజిస్టరు చేయబడింది. దాని రిజిస్టరు నెంబరు 68.

పైఅనాథ శరణాలయంలో 26మంది చేర్చుకొనబడినారు. అందు నాందేడు, వరంగల్, బీదర్, కర్నూలు, పెంగుడూరు, గుంటూరు, కృష్ణా, పూనా, చిత్తూరు, తిరుచినాపల్లి, కాంచి జిల్లాలకు చెందిన హిందూ,ముస్లిం క్రైస్తవ పిల్లలున్నారు. ఈ పిల్లల వయస్సులు 6 నుండి 14 వరకు ఉన్నవి. ఇందు రాజయ్యఅనే పిల్లవానిని హవల్దార్ పూరణ్‌సింగ్ దత్తతకు స్వీకరించారు.

భూదాన కార్యకర్తల శిక్షణ

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

భూవిప్లవాన్ని సాధించడానికి తెలంగాణాలోనే ప్రారంభమైన భూదాన ఉద్యమాన్ని సర్వవ్యాపకంచేయడానికి ఇబ్రహీంపట్నం తాలూకాలో మేడిపల్లి గ్రామంలో 18 ఏప్రిల్ 1955 నుండి 21 ఏప్రిల్‌వరకు కార్యకర్తల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడుతున్నది.

శిక్షణ పొందదలచిన కార్యకర్తలు భూదానయజ్ఞ సమితికి ముందే తెలుపవలసి యుంటుంది.

కార్యకర్తల శిక్షణ శిబిరమును సంత్ వినోబా అంతరంగిక కార్యదర్శి శ్రీ దామోదరదాస్ ముంధ్‌డాగారు ప్రారంభిస్తారు.

ఆంధ్ర అసెంబ్లీ బడ్జెటు సమావేశం

జూన్ మాసాంతంలో జరుగునని ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 12

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ రాష్ట్ర శాసనసభ బడ్జెటు సమావేశం జూన్ మాసాంతంలో జరుపబడునని,అప్పుడు 1955-56 బడ్జెటువర్తించబడునని అన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెటుసమావేశం ఒకమాసం రోజులపాటు జరుగుతుందనీ,అనుయాయినికి బడ్జెటును తయారుచేయడంపూర్తి కుదుందని ఆయనన్నారు.

ఆంధ్ర అసెంబ్లీ తొలిసమావేశం ఏప్రిల్ 22 వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతున్నదని, ప్రజాసోషలిస్టునాయకుడు శ్రీ పి. వి. జి. రాజు, కమ్యూనిస్టునాయకుడు శ్రీతుమ్మలపల్లి కుందయ్యగారలకోరికపై యిట్టి ఏర్పాటుచేయబడుతున్నదని తెలిపారు. ఆరోజునే స్పీకరుఎన్నికజరుగుతుంది.

ఆంధ్ర గవర్నరు శ్రీ సి.ఎం త్రివేది సాయంత్రం 5-30 గంటలకు అసెంబ్లీలో ప్రసంగిస్తారు. ఉదయం 11 గంటలకు స్పీకరు ఎన్నికజరుగుతుంది.

అసెంబ్లీ సమావేశం జరగని అనివారం ఏప్రిల్ 24 వ తేదీన సాయంత్రం 3గంటలలోగా గవర్నరు ప్రసంగానికి సవరణలకునోటీసులుయివ్వాలి.

గవర్నరు ప్రసంగంపై చర్చ ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో జరుగును. క్రొత్త స్పీకరు ఎన్నికఅనంతరం అసెంబ్లీ వాయిదావేయుందు డిప్యూటీస్పీకరు ఎన్నికకు ఒక తేదీ నిర్ణయించబడునని ముఖ్యమంత్రి అన్నారు.

స్పీకరు ఎన్నికను నిర్వహించడానికి గవర్నరు ఒక తాత్కాలికస్పీకరును నియమించారు.

కొన్నిప్రశ్నలుయివ్వబడితే సభ్యులు నుండి వచ్చినవని కొన వీలైన వచ్చే సమావేశంలో అనుమతించాలోలేదో స్పీకరు నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

196 మంది సభ్యులలోను 50 మందికి పూర్వ రెవిన్యూ సెక్రటేరియట్ పద్దగల క్రొత్తహాస్టలులోను120మందికి పాత హాస్టలులోను ఏర్పాట్లుచేయబడుతుంది. ముగ్గురు మహిళలకు ప్రత్యేక బ్లాకు నిర్మించబడింది.

హరిజన శాసనసభ్యుల సమావేశం

కార్మిక మంత్రి శ్రీగౌతులచ్చన్నగారు హరిజన శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యుల సమావేశాన్ని ఏప్రిల్ 28 వ తేదీన ఏర్పాటుచేస్తున్నారు. ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆస్తి స్వాధీనం

రాజ్యాంగ సవరణబిల్లుపై నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ప్రధానినెహ్రూ నేడు లోకసభలో రాజ్యాంగ సవరణబిల్లును ప్రతిపాదిస్తూ సర్వసమ్మత నిర్ణయంపై రాజ్యాంగ చట్టానికి సవరణ రాజ్యాంగ నిర్మాణలక్ష్యాలకు అనుగుణంగానే ఉన్నదని పరిహారం లేకుండా ఏ ఆస్తినీ ప్రభుత్వం స్వాధీన పరచుకోదని ఉద్ఘాటించారు.

ప్రజాస్వామిక పాలన సాగడానికి శాసనసభలకు విశ్వాసం అవసరమని పెలట్టు కమిటీచేసిన మార్పులతో రాజ్యాంగ సవరణబిల్లును పరిశీలించాలని సభను నెహ్రూ కోరారు. ప్రజాశ్రేయస్సుకు ప్రైవేటు ఆస్తుల రక్షణకూడాత్తు కుదరదని ఆయన హెచ్చరించారు.

సమస్త పరిహారాల పరిమాణం ఎంత ఉండాలో అన్నవిషయం న్యాయస్థానాల పరిధిలోనుండి తొలగించి వాటిని నిర్ణయించే కార్యభారం పార్లమెంటుకు ఒప్పగించడమే ఈ బిల్లు సంకల్పమన్నారు. అత్యవసరమైతే కప్పించి యంత్రాంగాలను జాతీయంచేసే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు.

పోలింగ్ ఆఫీసర్‌పై దౌర్జన్యం

ఘట్రి, ఏప్రిల్ 12

స్థానిక సంస్థకు ఎన్నికలు జరుగుతున్న విజ్ఞ - కుర్వకతి పోలింగ్ స్టేషన్‌కు చెందిన పోలింగ్ ఆఫీసర్లను బాలురు తీసుకొనివచ్చి భయపెట్టారు. బ్యాలట్ పెట్టెలను నాశనం చేశారు.

తాము బెంగాలీయులా లేకఆస్థానీయులా అని వారు పోలింగ్ ఆఫీసర్లను అడిగి ఎన్నికలలో అవరోధం కలిగించారు. అందు నిన్నాఅనేఆఫీసర్ జనలపైన రేతులపైన గాయాలు తగిలినవి.

శ్రీమతి సుధాజోషి నిరాహార దీక్ష

పోర్చుగీసు పోలీసు తనముఖంపై ఉమ్మివేసిన కారణంగా

బెల్గాం, ఏప్రిల్ 12

తన ముఖంపై ఉమ్మివేసిన పోర్చుగీసు పోలీసువారి పిన్గుహాలిన దుర్యత నిరసనగా గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి సుధాజోషి నిరాహారదీక్షను బూనింది ఆమెతరెస్టు చేయబడిన తరువాత తుయూకా పోలీస్ స్టేషన్‌లో ఉండగా ఈ సంఘటన జరిగింది. ఆమె సహచారిణి అయిన 65 యేండ్ల శ్రీమతి అంబికాబాయిపండేకర్ కూడా ఈ కారణంగానే నిరాహారదీక్ష బూనింది.

పోలీసులు యితర సత్యాగ్రహుల ముఖంపైకూడ ఉమ్మివేశారని తెలుస్తున్నది.

తుపాకి గుండ్లను మరణించిన సబ్ ఇన్స్‌పెక్టర్

ఆగ్రా, ఏప్రిల్ 12

తుపాకి గుండ్లను మరణించిన సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్-ఎస్-ఎల్ ఉపాధ్యాయ తుటుంబానికి రు. 5000 లను యు. పి. పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ మంజూరు చేశారు. ఉపాధ్యాయ ఇటీవల ప్రఖ్యాత దోపిడిదొంగ మాన్ సింగ్ జట్టుతో పోరాడుతూ మరణించిన విషయం పాఠకులకు విదితమే.

(యు.పి.బి)

గాంధీజీపై చిత్రాలు

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

గాంధీజీ, ఆయనబోధనలను గురించి చలనచిత్రాలు నిర్మించడానికి యిరువురు విదేశీ చలనచిత్ర నిర్మాతలు తమ బాంధవ్య వ్యక్తపరిచారనీ అందులో ఒకరు గాబ్రియల్ పాస్కల్, అనీ అతడు మరణించడంతో వారికోర్కె సఫలంకాలేదనీ నేడు లోకసభలో సమాచారశాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ తెలిపారు- ఇటీవలగా లోటో శ్రేమింగర్ అనాంధకు చెల్లించగలిగాను ఎట్టిసౌకర్యాలకు గాని తిరిగి ప్రభుత్వానికి బాధ్యత లేదనీ కూడా ఆయన అన్నారు. ఈతేదు చలనచిత్రంలో గాంధీజీని చూపించడలుచుకోలేదు, గాంధీజీ బోధనలను ప్రజలపై వాటిప్రభావాలను యీతేదు చూపించదలిచారు. [యు. పి. బి]

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి

వెంకటేశం, కమీషన్ ఏజంటు

(కర్నూలు రోడ్లు)

హైద్రాబాద్ 12-4-1955

120 కేజీల పల్లా ఒక్కంటికి

పత్తి	125-0-0 165-0-0
పెసర్లు	23-0-0 26-0-0
గొడ్డు తియ్యం	30-10-0 35-8-0
సింగిల్లు	33-0-0 36-11-0
సాంబల్లు కొత్తవి	38-8-0 40-0-0
సాంబల్లు	48-0-0 56-0-0
మూకలు	20-0-0 23-0-0
గొట్టె తియ్యం	28-0-0 30-0-0
కందులు పెద్దవి	23-0-0 24-8-0
కందులుచిన్నవి	20-12-0 24-4-0
మినుములు	32-10-0 35-0-0
లంకలు	17-8-0
పెసలు	19-8-0 20-0-0
ఉలవలు	13-8-0 14-0-0
వెల్లం	26-0-0 31-0-0
వెల్లకొన్నలు	16-0-0 20-0-0
మిరప కాయలు	95-0-0 120-0-0
ఎల్లిగడ్డ కొత్తది	5-8-0 8-0-0
చింతపండు	27-0-0 30-0-0
జీలకర్రలు	19-0-0 21-0-0
వెల్లనువ్వులు	50-0-0 60-0-0
ఇలాయితులాకుచిన్నది(నం01కి)	31-8-0
బోధన్ కిస్కరి (నం013)	87-8-0
ఆముదాలు	24-12-0 24-14-0
పెద్దకరిదివస్త్ర	33-0-0 34-0-0
చిన్నకరిదివస్త్ర	27-8-0 28-8-0
కనగవస్త్ర	25-0-0 26-0-0
పెనరవస్త్ర	37-0-0 38-0-0
మీనవస్త్ర	54-0-0 56-0-0
లంకపిండి	25-0-0

16 శేర్ల తూనము

ఫనియాలు	7-12-0 8-0-0
మెంతులు	6-0-0 7-8-0
జీరా	3-8-0 4-0-0

12 శేర్ల తూనము

అల్లం	7-8-0 8-0-0
యెల్లిగడ్డ	1-8-0 4-8-0
పల్కాకాని	9-0-0

40 శేర్ల తూనము

నెయ్యి	100-0-0 110-0-0

ఈ ప్రకారము తూలోకి అయిన ధరలు బ్రాయబడినాము. గిట్టినవస్తువులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

నేటిరాత్రి 6 వ సంయుక్త వారము నేటిరాత్రి

ప్రతిభా వారి

'రేచుక్క'

అంజలిదేవి, యన్. టి. రామారావు, ప్రమీల, సదాశివరావు, జోగారావు, పేకేటి, గాడేపల్లి.

కమల్ ప్యారడైజ్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix చక్రమియా విడుదల.

నేటిరాత్రి 6 వ వారము నేటిరాత్రి

వాహినీ వారి

'బంగారు పాప'

సాగర్ ప్యారమౌంట్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

నేటిరాత్రి 3 వ వారం నేటిరాత్రి

షేక్ ముక్త్యార్స్ వారి

"మంగు"

తారలు: షేక్ ముక్త్యారు, నిగారు, ముఖరి, అన్వారి, శిలరమణి

జమ్‌షుద్ మహల్ హయిద్రాబాదు.

మనోహర్ సికింద్రాబాదు.

శ్రీ సి నీ కళా పి క్చ ర్స్ రిలీజ్.

Trupix.

15-4-55 (శుక్రవారం) గొప్ప విడుదల.

మిస్టర్ అండ్ మిసెస్

"55"

తారలు: మధుబాల, గురుదత్, లలితాపవార్.

ఒకే పర్యాయము:

ప్యాలెస్ కమల్ మహాల్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix. హెన్‌లీలా పిక్చర్స్ రిలీజ్

రేపే గొప్ప విడుదల.

సాగర్ హైద్రాబాదు.

రోహిణి వారి

"బీదలఆస్తి"

(తెలుగు)



తారలు: జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, రాజనాల, రమణారెడ్డి, జానకి, హేమలత, చంద్రకుమారి,

చిత్ర రహత్ మార్కండేయ

సికింద్రాబాదు. హయిద్రాబాదు. వరంగల్.

(Cima) పూర్ణా రిలీజ్.

రేపే గొప్ప విడుదల.

బసంత్ వారి

'డాకు'

తారలు:

శశికళా, మెమ్మికపూర్, అన్వర్, కుల్ దీప్.

అశోక్ మనర్వా

హైద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix

నేటిరాత్రి 4 వ వారం నేటిరాత్రి

వక్కిరాజా స్టూడియోవారి

'ఆజాద్'

తారలు:- దిలీప్‌కుమార్, మీనాకుమారి, ఓంప్రకాశ్;

ప్రభాత్ ప్లాజా

హయిద్రాబాదు సికింద్రాబాద్

Cima. రాజశ్రీ రిలీజ్.

గ్రామ వార్తలు

శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల

వరంగల్, ఏప్రిల్ 10

1955-56 సంవత్సరమునకు యీ దిగువ పేర్కొనబడిన వారలు శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాలపాలక వర్గ సభ్యులుగా నెన్నుకొనబడిరి.

శ్రీ మాదిరాజు రామకోటీశ్వర రావుగారు అధ్యక్షులు, శ్రీ కాంతి వెంకటరాజు సరస్యాగారు ఉపాధ్యక్షులు, శ్రీ ముదిగొండ వీరేశలింగ శాస్త్రిగారు ప్రధాన కార్యదర్శి, శ్రీ దకలం నాగభూషణరావు గారు సహాయ కార్యదర్శి, శ్రీయుతులు చందా కాంతయ్య, ముంగొండ దినపీతయ్య, పెనుకొట్టి చంద్రశేఖరం, అకారపు రాజు చెన్న విశ్వేశ్వరరావు, ప్రద్యుమ్నానంద భారతీస్వామి, చాగంటి భాస్కరలింగశాస్త్రి, చిదిరాల సోమశేఖరం గారలు సభ్యులు.

నల్లగొండ పి. సి. సి. సమావేశం

నల్లగొండ, ఏప్రిల్ 12

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ అత్యవసర సమావేశం నిన్న శ్రీ ఎం. ఎస్. రెడ్డి అధ్యక్షతన జరిగి వచ్చేనెలలో జరుగనున్న పంచాయతీ బోర్డు ఎన్నికలను సక్రమంగా జరిపించేందుకు 8 మంది సభ్యులతో ఒక సబ్ కమిటీ బోర్డు ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు యువజనులను కాంగ్రెస్‌లోకి తీసుకురావడానికి ఉద్దేశించి మరో ముగ్గురితోకూడా ఒక ఉపసంఘం ఏర్పడింది. జిల్లాలో పారిశ్రామికులు, కార్మికుల సంబంధాలను గురించి పరిశీలించే ఉపసంఘం కూడా ఏర్పాటైంది.

ప్రదేశ్ కాంగ్రెస్ సర్క్యులర్లను సరిగా అమలుపరచుకొని విప్లవక అమలు పరించాలని కార్యకర్తలకు శ్రీ ఎం. ఎస్. రెడ్డి హితవుపరిచారు.

జోగిపేట వర్తకుల హడావుడి

జోగిపేట, ఏప్రిల్ 12

వర్తకసంఘం కార్యదర్శి లైసెన్సును ఏడాది పాటు రద్దు పరచిన మార్కెట్ కమిటీ చర్యకు వ్యతిరేకంగా జోగిపేట వర్తకులు హడావుడి జరిపారు. ఏప్రిల్ 9న వర్తక సంఘం సమావేశమై మార్కెటు కమిటీ ఏర్పాటయిన ప్రాతిపదికను గురించి విమర్శిస్తూ తీర్మానించారు. హయిద్రాబాదు వ్యవసాయ మార్కెట్ల (సవరణ) చట్టం 1950, సెక్షన్ 15 (1) ప్రకారం కమిటీని రద్దుపరచాలని కోరుతూ కూడా తీర్మానించబడింది.

[ఎ. ఎన్. ఎస్]

సికింద్రాబాద్ మేయర్ల ఎన్నిక

సికింద్రాబాద్, ఏప్రిల్ 12

సికింద్రాబాదు మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిమిత్తం సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 9వ సమావేశం ఏప్రిల్ 18వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

మొగిలిగిద్ద జాతర: ఎగ్జిబిషన్

పాడ్‌నగర్, ఏప్రిల్ 12

మొగిలిగిద్ద గ్రామములో గతవారం జరిగిన జాతర సందర్భంగా జాతీయ విస్తరణ సర్వీస్ ఆధ్వర్యాన ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటుయింది. వ్యవసాయ శాఖవారు అభివృద్ధికర పరికరాలను ప్రదర్శించారు. కాటన్స్ పరిశ్రమల శాఖ ఏర్పాటుచేసిన స్టాలులో రు. 25లకు లభించే మిన్నివడుకు సాధనం జనాన్ని ఎక్కువసేపుండి దృష్టి నాకర్షించింది. ఎన్. ఇ. ఎస్, వైద్య శాఖ స్టాల్సుకూడా వలువురికి విజ్ఞానదాయకాలయ్యాయి.

6వ తేదీ రాత్రి పిఠి భాగవతం ఏర్పాటయింది. 7వ తేదీన భజనలద్వారా ఎన్. ఇ. ఎస్. బ్లాకుల్లో కృషి ప్రజలకు వివరించబడింది. 8వ తేదీన జరిగిన శిశుప్రదర్శనములో 100 మంది శిశువులు పాల్గొనగా వారికి స్వల్పమయిన పాయి, అటుబొమ్మలు ఎన్.ఇ.ఎస్. అధికారులచే పంచబడ్డాయి. సహకార శాఖవారు చలనచిత్రాలు ప్రదర్శించారు.

ఈ జాతర సందర్భములో కాడ్మింటన్, వాలీబాల్ టోర్నమెంట్లు కూడా జరిగాయి.

పాడ్‌నగర్ ఎన్. ఇ. ఎస్. బ్లాకు క్రింద మొగిలిగిద్ద గ్రామంలో ఇటీవలగా పశువుల చెరువు అప్రోచ్‌రోడ్, కమ్యూనిటీ రేడియో మున్నగునవి యేర్పాటయ్యాయి. మరో చిన్న చెరువు, ప్రయాణీకులకు హాలు మున్నగునవి నిర్మాణంలో ఉన్నాయి. 13వ తేదీన వ్యవసాయమంత్రి డా॥ చెన్నారెడ్డిగారు మొగిలిగిద్ద గ్రామము సందర్శిస్తున్నారు.

[ఎ. ఎన్. ఎస్]

మానుకోట వార్తలు

మానుకోట, ఏప్రిల్ 8

వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సూకల రాంచంద్రారెడ్డిగారు ఏప్రిల్ 4వ తేదీన ఓముళ్ళపల్లిలోను 6వ తేదీన ఆలేరుగ్రామములోను పాఠశాలభవన శంకుస్థాపన జరిపిరి. వారు ఓముళ్ళపల్లిలో స్వయముగా అయిదువందల విశాలమైన పాఠశాల భవనము నిర్మించుచున్నారు. నిర్మాణ కార్యక్రమము చాలవుగా కొనసాగుచున్నది. ఆలేరు గ్రామ ప్రజలుదీక్షాహముగా ఆహ్వానించి 18 జతల ఎడ్లతో అతి బ్రహ్మాండముగా ఊరేగింపు జరిపిరి.

మానుకోట తాలూకా అబ్బాయిపాలెం బంగ్లావద్ద పశువుల అంగడి ఏర్పాటు చేయుచున్నారని తెలియుచున్నది.

దోర్నకల్ జంక్షన్‌లో ఢిల్లీనుండి వచ్చే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు గాలివానవలన సంభవించిన ప్రమాదము పాఠకులకు తెలిసిన విషయమే. రేపు తెదీన రెండవ ప్రమాదము జరిగినది. దోర్నకల్ జంక్షన్‌లో రాత్రి 12 గంటలకు వచ్చిన ఫోర్‌డౌన్ పాసింజర్ క్యాబేజీలు కొత్తగూడెంకిరెండు పదలిపెట్టగా తెల్లవారు జామున వచ్చే జనతా ఎక్స్‌ప్రెస్ వీటిని ఢీకొనగా కొంతమంది పాసింజర్లు స్వల్పగాయాలతో బయటపడిరి. ప్రాణనష్టము లేమియు లేదు. ఒక క్యాబేజీ మాత్రము పనికిమాలినదిగా దెబ్బతిన్నట్లుయిక్కడికి అందిన వార్తలవలన తెలియుచున్నది. (మా. వి)

గోవా సమస్యా పరిష్కారం

ఇండియా పోర్చుగీసు దేశాలు తెల్పుకోవాలని కూపర్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఇండియాలోని నూతన అమెరికా రాయబారి మిస్టర్ చెర్మన్ కూపర్ అమెరికా రాయబారి కార్యాలయంలో తొలి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ 'నేటో' బలోపేతం నంధతనీ గోవా సమస్య ఇండియా, పోర్చుగీసు దేశాలమధ్య పరిష్కారం కావాలని అన్నారు.

గోవాసమస్యకూడ చర్చకొచ్చేటట్లు 'నేటో'ను విస్తరించజేయాలని పోర్చుగీసు ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని అమెరికా అంగీకరించినదా? ఈ ప్రశ్న పరిష్కారానికి అమెరికా కలుగజేసుకొని పనిచేస్తుందా? అని ప్రశ్నించగా మిస్టర్ కూపర్ పైవిధంగా అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు. 'అమెరికాలోని ప్రజలు భారతదేశ తటస్థ విధానాన్ని అభినందిస్తున్నారు. భారతదేశం ప్రపంచంలో శాంతికొరకు విశ్వసనీయమైన కృషిచేస్తున్నది. వాస్తవానికి మా అంతర్జాతీయ విధానంలోని మూలసూత్రాలకు పంచశీలకు ముఖ్య ముఖ్య విభేదంలేదు.'

మిస్టర్ కూపర్ ఇండియా, అమెరికాలమధ్య సంబంధాలు చాల సక్రమతీరులోనున్నవని ఆయనన్నారు. ఉభయ గృహసంస్థలమధ్య ఎక్కువ మమత్వభావం ఉన్నదని ఆయనన్నారు. అమెరికాలో ఇండియా పరిస్థితినికానుగా అవగాహన చేసుకొన్నా, అమెరికా పట్ల యిక్కడ కొంత దురభిమానం ఉన్నదని ఆయనన్నారు.

తమదేశం పలనరాజ్య తత్వానికి వ్యతిరేకిఅని బాండుంగ్ సమావేశం చాల లాభదాయమైన ఫలితాలు నివ్వగలదని తన ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

మిలటరీ ఒడంబడికల విషయంలో తన ప్రభుత్వవైఖరి ప్రతిదేశం తనకు నచ్చినట్లు వర్తించాలనేఅయనఅన్నారు. పాకిస్థాన్‌కు యిచ్చిన మిలటరీ సహాయం రక్షణ కార్యకలాపాలకే ఈ నిబంధనకు భంగం కలిగితే ఏమి జరుగుతుందో ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ వివరించి యున్నారని కూపర్ అన్నారు.

పాకిస్థాన్ వార్తలు

శాంతిశీకుల సమన్వయ ప్రయత్నాలు

కరాచి, ఏప్రిల్ 12

ఈఅర్థ ప్రధాని కల్నల్ నాసర్ నిన్న మధ్యాహ్నం పాకిస్తాన్ నౌకాదళాన్ని సందర్శించారు.

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రిగా నియమించబడిన డా॥ ఖాన్‌సాహెబ్ లాహోరునుండి కరాచికి వచ్చారు.

పాకిస్తాన్‌లోని తమ సన్నస్థలాలకు వాగోలే శాంతిశీకుల్ని తిరిగి తీసుకొనడానికి పాకిస్తాన్ అంగీకరించినది.

పాకిస్తాన్ ప్రభుత్వం ఈ విషయాన్ని ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. తాము గౌరవంగా పాకిస్తాన్‌లోనే నివసించవచ్చునని ఈ ప్రకటన మైనారిటీ కమ్యూనిటీకి హామీ యిచ్చింది. పాకిస్తాన్‌లోని మెజారిటీ వర్గం ఎంత పౌరులో మీరు అంతే పౌరులు.

భారత పునరావాసశాఖా మంత్రి శ్రీ మెహర్చంద్‌ఖన్నా పాకిస్తాన్ శాంతిశీకమంత్రి శ్రీ అమీర్‌ఖాన్‌తో కలసి శాంతిశీక ఆస్తిని గురించి చర్చించారు. ఈ చర్చలకై అమీర్‌ఖాన్ తన పంజాబ్ పర్యటనను వాయిదా వేసుకొన్నారు. శాంతిశీక ఆస్తి విషయమై అన్ని విషయాలను చర్చించడానికిగాను మరికొన్ని రోజులు కరాచీలో ఉండడానికి శ్రీమెహర్చంద్‌ఖన్నా నిర్ణయించుకొన్నారు. ఆయన 14వ తేదీన న్యూఢిల్లీ వచ్చి ఏప్రిల్ 15, 16వ తేదీలలో జరిగే పునరావాస మంత్రుల సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ సమావేశంలో పంజాబ్ పెప్సు ఢిల్లీ, యు. పి, బొంబాయి, రాజస్థాన్ మున్నగు రాష్ట్రాలలోని పునరావాస కార్యక్రమాలు దర్శకు వస్తాయి.

ఆంధ్రలో మోనజైట్ గనులు

రాజ్యసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఆంధ్రరాష్ట్రపు సముద్ర తీరపట్టణాల్లో అనేకచోట్ల మోనజైట్ ఖనిజం దొరుకగలదనీ ఆంధ్రలోని ఫీల్డు పార్టీలు ప్రభుత్వానికి తెలిపినట్లు యీ వేళ రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని నెహ్రూ తెలియజేశారు. ఈ ఖనిజం ఎంత దొరుకేదీ వివరాలు తెలుసుకోవలసియున్నాయట.

డా॥ రఘువీర్‌సింగ్ ప్రశ్నకు సమాధానమిస్తూ సూక్లియర్ రియాక్టర్ నిర్మాణం, శిక్షణను చేపట్టబడగలదనీ వచ్చే ఏడాదికి యీ రియాక్టర్ పని ప్రారంభించవచ్చుననీ ప్రధాని జవాబిచ్చారు. దీని నిర్మాణానికి 36 లక్షలు ఖర్చుకాగలదు. రియాక్టర్ నిర్మాణానికి అవసరమైన చాలవిరకరాలు ఇండియాలో లభించడంలేదని కూడా ఆయనన్నారు.

కౌన్సిల్ సభ్యులకు శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కాటంగో ఒక ప్రశ్నకు జవాబిస్తూ అమెరికాలో కొనుక్కొన్న సాంకేతిక సహాయతా పథకం ఐడిక ప్రకారం ఇండియాకు 21మంది నిపుణులు సాంకేతికాధికారులు పంపబడ్డారని తెలిపారు.

మరికొన్ని ప్రశ్నలకు వాతపూర్వకమైన సమాధానాలిస్తూ ప్రధాని నెహ్రూ ఐక్యరాజ్యసమితికి ఇవ్వవలసిన సంయుక్త విరాళం క్రింద పాకిస్తాన్‌పద్దుగా అని ఇండియాకు 242885 డాలర్లు అప్పుతీసుకున్నదని తెలిపారు. బిటిక్ పోర్నియో ప్రభుత్వం ఇండియాకు 10 వేల మంది రైతులను అక్కడ స్థిరనివాసమేర్పరచుకోడానికి పంపవలసిందిగా కోరుతూ అందజేసిన ఆహ్వానాన్ని ఉపసంహరించుకున్నట్లు కూడా ఆయన అన్నారు. ఇండియాలో ఉంటున్న కొరియా మాజీసైనికులకు పౌరసత్వాలు ఇవ్వబడినప్పటికీ పరిపాలనా విషయక కారణాలవల్ల వారు మిలటరీసిబ్బందిలోకి ఉంచబడ్డారనీ వారి ప్రవర్తనలు శాకపోకలపై నిబంధనలు లేకపోయినా సైనిక శిబిర కార్యాదులను వారు పాటించాల్సి ఉందనీ ప్రస్తుతం ఇండియాలో 87 మంది మాజీ కొరియన్ యుద్ధ ఖైదీలున్నారనీ వారిలో 31 మంది ఇక్కడే స్థిరపడిపోదలిచారనీ ఇతర తటస్థ రాజ్యాలకు పోదలిచిన మిగిలిన వారివిషయం ఐక్యరాజ్య సమితితో ఆలోచించబడుతున్నదనీ నెహ్రూ తెలిపారు. (యు-పి-ఐ)

సమాధిలో ఉన్న బాలికను కాపాడుతున్న నాగరాజు

కటక్‌వద్ద విచిత్ర సంఘటన

కటక్, ఏప్రిల్ 12

పడగవిప్పి ఒక నాగరాజు కాదాత్మ్యంతో సమాధికరై దైవసన్నిధిన పడిఉన్న ఒక 17 సంవత్సరాల బాలికను కాపలాకాస్తున్న ఉదంతంఇక్కడికి సమీపాన గల భంజానగర్ అను గ్రామంనుండి తెలియవచ్చింది.

ఆగ్రామంలోని గుట్టమీద ఒకదేవాలయంఉంది. ఆ దేవాలయంలో ఒక బాలిక 10 రోజులుగా నిరాహారదీక్షతో సమాధికరై దైవసన్నిధిన పడిఉంది. ఆ బాలికను పడగవిప్పిన ఒక నాగరాజు కాచిఉన్నాడు. ప్రజలు తండోప తండాలుగావచ్చి యీ విచిత్రం చూసి పోతున్నారు.

భంజానగర్, ప్రఖ్యాత ఒరియా కవి ఉపేంద్రభంజ్ జన్మస్థలం.

(యు-పి-ఐ)

శ్రీ వి. రామారావుకు సన్మానం

హయిద్రాబాద్, ఏప్రిల్ 7

షెడ్యూల్డు కాస్టులు, షెడ్యూల్డు ట్రైబ్స్ మాజీసేవకుల ట్రైబ్సు పెనుకబడిన తరగతుల ఫెడరేషన్‌కు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ వి.రామారావుగారి గౌరవార్థం కంట్రాక్టర్ శ్రీ జి. దానయ్య యింట నిన్న చిక్కడపల్లిలో అఖిల హయిద్రాబాద్ ఆరుంధతీయ మహానభ సన్మానసభ ఏర్పాటుచేయబడింది. హయిద్రాబాద్ రాష్ట్ర దళిత జాతిసంఘ అధ్యక్షులు శ్రీ శంకర్ దేవ్, శ్రీ రాజయ్య ఆయనను అభినందిస్తూ ప్రసంగించారు. అస్పృశ్యతా నివారణకుగాను ఆరుంధతీయ మహానభకు రాష్ట్ర ప్రభుత్వం రు. 5,000 మంజూరు చేసింది.

రాష్ట్ర యువజన సంక్షేమం

స్త్రీలు అమలునకై చర్చలు

హయిద్రాబాద్, ఏప్రిల్ 12

హయిద్రాబాదు అసెంబ్లీహాలులో గల స్పీకర్ చేంబర్‌లో నేడు విద్యార్థి ఉద్యమాలతో సంబంధంలేని రాష్ట్ర యువజన సంక్షేమ కమిటీ సమావేశం స్పీకర్ శ్రీ కె.ఎస్. వైద్యనాథన్ అధ్యక్షతన జరిగింది. ఉద్యమాలయాలు /లక్ష్యాలను శ్రీ వైద్యనాథ్ సభ్యులకు తెలిపారు.

ఇటీవలగా శ్రీ వైద్యనాథ్ అధ్యక్షులు, డిప్యూటీమంత్రి ఎకిలేఖర్ ఉపాధ్యక్షులుగా 14 మంది సభ్యులుగల ఒక కమిటీ ఏర్పాటైంది.

వాసుదేవనాయక్, ఎవ్.ఎం.జీలానీ, రాజారాం, హబీబుల్లాహుస్సేనీ, డి. ఎస్. ఆనందరావు, పాటిల్‌గార్లు కమిటీ సమావేశానికి హాజరయ్యారు. విద్యాశాఖ, యువజనసంక్షేమ పథకంగురించి చేస్తున్న కృషిని శ్రీ ఎస్.పి. తెలిపారు. స్కీము అమలుమంగురించి జీలానీ, ఆనందరావుగార్లు ప్రసంగించారు. ఎక్స్ఛేంజ్ అధ్యక్షతనస్కీము నిబంధనలు మున్నగునవి తయారుచేసేందుకు ఉపసంఘం ఏర్పాటైంది. ఇది మే 21 లోగా నివేదికను సమర్పిస్తుంది.

హైద్రాబాద్ మేయర్ ఎన్నిక

ఏప్రిల్ 16వ తేదీన

హైద్రాబాద్, ఏప్రిల్ 12

హైద్రాబాద్ మేయర్ ఎన్నిక, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఏప్రిల్ 16వ తేదీన జరుగగలవు.

మహబూద్దీన్‌ఖాన్ మేయర్‌గాను, శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నిక కాగలరు.

రేడియో

హైద్రాబాద్

(411.0 మీటర్లు 730 కిలోసై)

గురువారం ఏప్రిల్ 14

ఉ॥ 6 50 *సుప్రభాత్ (రి.), 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 (తె. బా.), 7-15 జె. ఆంజనేయులు: వీణ 7-45 జైనుల్ ఆబేదీన్:గీత్, భజన్, 8-00 (ఆం.బా.), 8-15 (హిం.బా.), 8.30 భయాల్,9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 *జి.వి.పట్టాభిరామ్, నారాయణరావ్ బ్యాన్ (రి.), 12-50 (మ. బా.), 1-00 శ్రీనంసార్,1-45 నాదస్వరం (రి.), 1-50 (తె. బా.), 2-00 *ప్రసార సమాప్తి.

సా॥ 5-30 *భజన్, 5-45 జైనుల్ ఆబేదీన్: భజన్,6-00 సాహిత్యకార్యక్రమము (హిందీ), 6-30 వేణువు (ఎరి.), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 (గ్రామీణ పిల్లలకోసం కథ (యూనిక్ కథ),7-00 (తె.బా.), 7-15 (గ్రామీణ మీటింగులు, ప్రసంగము, వేదనూనెతో నబ్బురియారుచేయుట, సూచనలు, 7-45 (క.బా.), 8-00 బాలానామీక్ష (హిందీ),8-15 భజన్ 8-30 ప్రసార్ గీత్ (ఎరి), 9-00 (ఆం. బా.), 9-1- (హి. బా.), 9-30 జె. ఆంజనేయులు: వీణ, 10-00 రాగమిహారం, సంగీతకూటకము,10-30 *ప్రసార సమాప్తి.

హకీం పరాంకుశదాసుగారి యింట

ప్రతిఆదివారం జరిగేఆయుర్వేద వైద్యుల సమావేశం ఈసారి వచ్చేఆదివారం సాయంత్రం 6-30 గంటలకు జరుగునని ఆయుర్వేదిక సంఘం వారు తెలుపుకున్నారు.

హైద్రాబాదు ప్రభుత్వం సివిల్ సప్లయిస్ కమీషనర్ కార్యాలయం హైద్రాబాదు-దక్కన్

1955 మార్చి 31.

ప్రకటన

సివిల్ సప్లయిస్ శాఖకుచెందిన ఈ క్రింది ఫెస్టుమన్ ట్రాక్టర్లు-ట్రెయిలర్లతోనహా హైద్రాబాదుదక్కన్ చిరాగ్‌అలీగల్లీలోనున్న సివిల్‌సప్లయిస్ శాఖ వర్క్‌షాపులో 1955 ఏప్రిల్ 18 తేదీన ఉదయం 10 గంటల వేలంలో అమ్మబడగలవు.

ప్రతిట్రాక్టరు దానిట్రెయిలర్‌తో సహా వేర్వేరుగా అమ్మబడును.

క్రమ నంబ్యా	సివిల్‌సప్లయిస్ నెం.	రిజిష్టరు నెం.	హార్స్‌పవర్	వివరాలు	మోడల్
1	35	1313	24	ట్రాక్టరు	1952
2	--	1314		ట్రెయిలర్	--
3	36	1315	24	ట్రాక్టరు	1952
4	--	1316		ట్రెయిలర్	--
5	37	1317	24	ట్రాక్టరు కాచ్‌తోసహా	1953
6	--	1318		ట్రెయిలర్	--

ట్రెయిలర్‌తో సహా ప్రతిట్రాక్టరుకు కల్దారు రూ. 1,000 లు వెయ్యి రూపాయలు అమ్మకమును నడిపే అధికారువద్ద అడ్వాన్సు డిపాజిటు చేయనిదే ఏ వ్యక్తికి కూడా వేలములో పాలుపొడడానికి హక్కు లేదు.

కోనుగోలు దారులుగా ప్రకటించబడిన వ్యక్తులు ట్రాక్టరు యొక్క మొత్తం విలువను మూడు దినములలోపుగా చెల్లించవలెను. ఆ విధంగా చెల్లించకపోయినట్లయితే ట్రాక్టరు మరల వేలం వేయబడుతుంది. అట్లు చేసినప్పుడు ఏదైనా నష్టముగాని లేక లోటుగాని ఏర్పడినచో దానిని పూర్వపు కోనుగోలుదారుడు భరించవలెను.

ట్రాక్టర్లను హైద్రాబాదు-దక్కన్ చిరాగ్‌అలీ గల్లీలో నున్న సివిల్ సప్లయిస్ శాఖ వర్క్‌షాపులో కార్యాలయం పనిచేసే దినములలో ఉదయం 10-30 గం. ల నుంచి సాయంత్రం 4-30 గం. ల వరకు చూడవచ్చును. ఆ విధంగా చూచుటకు అందుకు సంబంధించిన అధికారులు సౌకర్యములు కలిగింతురు.

ఇంకా ఇతర సమాచారమును స్వయంగా హైద్రాబాదులోని సివిల్ సప్లయిస్ కమీషనర్ కార్యాలయంలో అసిస్టెంటు డైరెక్టరు డిస్పోజల్ సెక్షను నుంచి పొందవచ్చును.

(సం.) జి. వి. చెల్లప్ప,

సివిల్ సప్లయిస్ కమీషనర్ తరఫున

డిస్పోజల్.

రేపే బ్రహ్మాండమైన విడుదల.

దర్శకత్వం: తాపీచాణిక్య. నిర్మాత: సి.వి.ఆర్.ప్రసాద్.

సంగీతము: మాస్టరు వేణు. నృత్యములు: వెంపటి.

ప్లేబాక్:- గంటసాల - సత్యం - జిక్కి - కృష్ణకుమారి - పి. నాగేశ్వరరావు.

ఒకే పర్యాయము:

దీపక్ మహల్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాదు సికింద్రాబాదు వరంగల్

పోషకులకు గమనిక: తెలుగు చిత్రపు చరిత్రలో మొదటి పర్యాయము దీపక్ మహల్ టాకీస్‌లో విశాలమైన తెరమీదచూపబడును

ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

హైద్రాబాదు పబ్లిక్ స్కూల్

ప్రకటన

హైద్రాబాదు-(ద) బేగంపేటలో ఉన్న హైద్రాబాదు పబ్లిక్ స్కూల్ యొక్క ప్రాథమిక సెక్షన్ కొరకు 1955 సం॥ జూన్ 15 వ తేదినుండి ముగ్గురు లేడీ టీచర్లు కావలెను.

కనీసపు యోగ్యతలు:- మెట్రిక్యులేషన్ ట్రెయినింగ్ అయిఉండవలెను. ఎక్కువ యోగ్యతలు కలిగి, అనుభవము ఉండి, పాఠశాల ఆవరణములో నివసించుటకు ఇష్టపడినవారికి ప్రాముఖ్యము యివ్వబడును.

ఒక్కొక్కరికి ఐ. జి. రు. 100-5-150 చొప్పున రెండు పదవులు గలవు. సీనియర్ లేడీటీచర్ వేతనము ఐ. జి. రు, 150-5-250 ఉండి, మామూలు కరువుబత్యము, ప్రావిడెంటుఫండ్ మొదలగు లాభములు పొందుదురు. ఉచిత నివాస భోజనవసతులు పాఠశాల సెలవులకు మూయబడు వరకు యివ్వబడును.

శ్రీ అభ్యర్థినులు, వారియొక్క యోగ్యతలు అనుభవము తెలుపుతూ వారియొక్క దరఖాస్తులకు యోగ్యతాపత్రములు (టెస్టిమోనియల్స్) జతపరచి ప్రిన్సిపాల్ హైద్రాబాదు పబ్లిక్ స్కూల్ బేగంపేటవారికి 30-4-1955 తేదివరకు పంపవలెను. ఇంటర్‌వ్యూ యొక్క తేది కాలము అభ్యర్థినులకు దర్శిలా తెలుపబడును.

రాయ్ శివరాజ్ బహద్దుర్ ప్రిన్సిపాల్

హైద్రాబాదు పబ్లిక్ స్కూల్.

PRINTED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY B.A. FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, KACHIGUDA.